www.vishalabharati.com
epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్
06 సెప్టెంబర్ 2023
సంపుటి:1 సంచిక:328

# విశాల భారతి


తెలుగు దినపత్రిక

## జానయ్య హత్యకు జగదీశ్ రెడ్డి సుపారీ

- అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్రమ కేసులు పెట్టిస్తుండు
- మంత్రి జగదీశ్‌రెడ్డి కనుసన్నల్లోనే పోలీసు కేసులు
- మంత్రి భూ కబ్జాలపై విచారణ జరపాలి
- జానయ్యపై పెట్టిన కేసులే ఆయనపై కూడా పెట్టాలి
- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్




..మిగతా | 2 | లో





# ఉదయనిధి వర్సెస్ హిందూ సనాతన ధర్మం

## క్షమాపణ చెప్పాల్సిందేనని హిందూ సంఘాల బెదిరింపులు

### తల తొలగిస్తే 10 కోట్లు బహుమానం బరితెగింపు ప్రకటనలు
### కుల రహిత సమాజం కోసం మాట్లాడటం తప్పవుతుందా?
### ఆధునిక కాలంలో కూడా కొనసాగుతున్న వర్ణవివక్ష, కుల వివక్ష
### ఉదయనిధి వ్యాఖ్యలు చేసినంత మాత్రాన సనాతన ధర్మం కనుమరుగు అవుతుందా?
### మైనార్టీ ఓట్ల కోసమే అంటూ పురంధరేశ్వరి విమర్శలు

**విశాలభారతి స్టేట్ బ్యూరో:**
హిందూ సనాతన ధర్మంపై ఉదయనిధి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి దారితీసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యలో సనాతన ధర్మంపై ఆయన చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని దేశ వ్యాప్తంగా హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అయోధ్యకు చెందిన ఓ హిందూ ధర్మకర్త ఉదయనిధి పోటోను తల్వార్ తో పొడిచి తన ఆక్రోశాన్ని వెల్లగక్కారు. అనంతరం ఉదయనిధి తల తొలగిస్తే 10 కోట్ల రూపాయలు బహుకరిస్తాని బహిరంగంగా ప్రకటించారు. దీంతో ఇప్పుడు ఉదయనిధి, సనాతన ధర్మం మధ్య వివాదానికి తెరలేసింది. దేశ వ్యాప్తంగా ఇది హాట్ టాఫిక్ గా మారింది. వాదోపవాదనలు జరుగుతున్నాయి.

**పెద్ద ఎత్తున ఆందోళన**
హిందూ సనాతన ధర్మం మలేరియా, డెంగ్యూ వ్యాధి వంటిదని ఉదయనిధి ఓ సమావేశంలో మాట్లాడటంపై ప్రస్తుతం భిన్నమైన వాదోపవాదాలు జరుగుతున్నాయి. దీనితో హిందువులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. దక్షిణాది ఉత్తరాది అన్న బేధం లేకుండా దేశం మొత్తం ఉదయనిధి పై మాటల తూటాలు పేల్చుతున్నారు. హిందూ సనాతన ధర్మం పై నోరు విప్పిన ఉదయనిధి రాజకీయాలకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. ఇక మైనార్టీ ఓట్ల కోసమే ఉదయనిధి ఈ వ్యాఖ్యలు చేశారని పలువురు ఆరోపించారు. ఒక్కొక్కరు బయటకు వచ్చి ఉదయనిధి తీరును ఎండగడుతున్నారు. మత చిచ్చు రేపవద్దని హెచ్చరించారు.

**5 వేల ఏళ్లుగా హిందూ మతం**
దేశ వ్యాప్తంగా అనేక మతాలు వచ్చాయి. కొన్నికనుమరుగై పోయాయి. కానీ 5 వేల ఏళ్లుగా హిందూ మతం మాత్రం కొనసాగుతూనే ఉందని పలువురు స్పష్టం చేశారు. తాజాగా ఉదయనిధి వ్యాఖ్యలు చేసినంత మాత్రాన హిందూ సనాతన ధర్మం కనుమరుగు కాదన్నారు. నిర్మూలన చేయడం

..మిగతా | 2 | లో

**వర్ణవివక్ష, కుల వివక్ష ఇంకా ఎందుకు పోలే**

ప్రపంచ దేశాలు సైతం భారత సనాతన ధర్మం వైపు చూస్తున్నాయి. ఇక్కడి హిందూ వ్యవస్థను అనుసరించేందుకు మక్కువ చూపుతున్నారని మన పెద్దలు నాటినుండి నేటి వరకు చెప్పకుంటు వస్తున్నారు. కుటుంబ వ్యవస్థ, సమాజం ప్రేమానురాగాలు బంధాలు, అనుబంధాలు ఇలా ఒక్కటేంటి అన్ని ప్రత్యేకమే. కానీ కుల వ్యవస్థతో కొన్ని సమస్యలు తప్పడం లేదు. వర్ణవివక్ష, కుల వివక్ష అధునిక కాలంలో కూడా కొనసాగుతూనే ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో కుల రహిత సమాజం కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని సమాజహితం కోరే వారు అభిప్రాయబడుతున్నారు.


## ఇండియా కాదు భారత్

### దేశం పేరు మార్చనున్న కేంద్రం?

### జీ20 సమావేశాల్లో రాష్ట్రపతి పేరు ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ గా ప్రచురణ

### వివిధ దేశాధినేతలకు ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ ఆహ్వానం

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**



కేంద్ర ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకున్నది. మన దేశం పేరును ఇండియా అని కాకుండా భారత్ గా పరిగణించనున్నది. ఇటీవల విపక్ష కూటమికి ఇండియా పేరు పెట్టిన విషయం తెలిసిందే. దీంతో అప్పటి నుంచే బీజేపీ నేతలు విమర్శలు మొదలుపెట్టారు. దీంతో కేంద్రం ఆంగ్లంలో ఉన్న పేరును 'ఇండియా' నుంచి 'భారత్'గా మార్చనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు రాజ్యాంగాన్ని సవరించనున్నారా? అన్న ఊహాగానాలు మొదలయ్యాయి. భారత్ అధ్యక్షతన ఈ వారాంతంలో జీ20 శిఖరాగ్ర సదస్సు జరగనుంది. ఈ సమావేశానికి ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల అధినేతలు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలోనే వీరికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సెప్టెంబరు 9వ తేదీన ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఇందుకోసం రాష్ట్రపతి భవన్ నుంచి ఇప్పటికే అతిథులకు ఆహ్వానం అందింది. అయితే, ఈ ఆహ్వానంపై అని బదులుగా అని ముద్రించి ఉండటం ప్రాధాన్యత సంతరించుకుంది. తమకు అందిన ఆహ్వానంలో ఈ మార్పును గుర్తించిన కాంగ్రెస్ పార్టీ ట్విటర్ వేదికగా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. "జీ20 విందు కోసం బదులుగా అనే పేరుతో రాష్ట్రపతి భవన్ ఆహ్వానం పంపింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 1లో ఇంతకుముందు 'ఇండియా: అది భారత్' అని ఉంటుంది. కానీ ఇప్పుడు మోదీ సర్కార్ వల్ల దీన్ని.. 'భారత్, అది ఇండియా, రాష్ట్రాల సమాఖ్య' అని చదవాలి. ఇది రాష్ట్రాల సమాఖ్యపైనా జరుగుతోన్న దాడి'' అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ సామాజిక మాధ్యమాల వేదికగా కేంద్రంపై ధ్వజమెత్తారు. ఈ పరిణామాల నేపథ్యంలో దేశం పేరు మార్పుపై ఊహాగానాలు జోరందుకున్నాయి. ఆంగ్లంలోనూ 'ఇండియా' నుంచి 'భారత్'గా పేరు మారుస్తూ ప్రధాని మోదీ ప్రభుత్వం ప్రత్యేక తీర్మానం తీసుకురానున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

## బండి సంజయ్ పై హైకోర్టు ఆగ్రహం

- గంగుల కమలాకర్ ఎన్నిక వివాదంపై విచారణ
- తదుపరి విచారణను ఈ నెల 20వ తేదీకి వాయిదా



**హైదరాబాద్,విశాలభారతి:** మంత్రి గంగుల కమలాకర్ ఎన్నిక వివాదంపై మంగళవారం రాష్ట్ర హైకోర్టులో విచారణ జరిగింది. కమలాకర్ ఎన్నిక చెల్లదంటూ గతంలో కరీంనగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై మంగళవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం బండి సంజయ్ తీరుపై అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బండి సంజయ్ అమెరికా

..మిగతా | 2 | లో



## అసెంబ్లీ కార్యదర్శితో డీకే అరుణ భేటీ

- తనను ఎమ్మెల్యేగా గుర్తించాలని విజ్ఞప్తి
- ఆర్డర్ కాపీ అందజేత

**విశాలభారతి, హైదరాబాద్:** అసెంబ్లీ కార్యదర్శితో బీజేపీ నేత డీకే అరుణ భేటీ అయ్యారు. మంగళవారం అసెంబ్లీకి చేరుకున్న డీకే అరుణ అసెంబ్లీ కార్యదర్శితో సమావేశమై.. తనను గద్వాల ఎమ్మెల్యేగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. గద్వాల ఎమ్మెల్యేగా కృష్ణమోహన్ రెడ్డిని అనర్హుడిగా ప్రకటించాలని.. డీకే అరుణను ఎమ్మెల్యేగా గుర్తించాలని ఇటీవల హైకోర్ట్ ఆదేశించిన విషయం తెలిసిందే. హైకోర్ట్ ఆర్డర్ కాపీని కేంద్ర ఎన్నికల సంఘం, అసెంబ్లీ కార్యదర్శికి ఇప్పటికే డీకే అరుణ అందజేశారు. డీకే అరుణను ఎమ్మెల్యేగా గుర్తిస్తూ గెజిట్ ఇవ్వాలని

..మిగతా | 2 | లో



## తెలంగాణకు మరో భారీ పెట్టుబడి

### రూ. 700 కోట్లు పెట్టేందుకు ముందుకొచ్చిన యూఏఈ దిగ్గజ సంస్థ

### దుబాయిలో సక్సెస్‌ఫుల్‌గా సాగుతున్న మంత్రి కేటీఆర్ పర్యటన

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**
రాష్ట్రంలో భారీ పెట్టుబడి పెట్టేందుకు మరో యూఏఈ దిగ్గజ సంస్థ ముందుకొచ్చింది. రూ.700 కోట్లు పెట్టుబడిగా పెట్టేందుకు యూఏఈ దిగ్గజ సంస్థ నాఫ్కో సుముఖత వ్యక్తం చేసింది. ఈ సంస్థ రాష్ట్రంలో అగ్నిమాపక సామాగ్రి తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనుంది. తెలంగాణలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్‌తో కలిసి అంతర్జాతీయ స్థాయి ఫైర్ సేఫ్టీ ట్రైనింగ్ అకాడమీని ఏర్పాటు చేసేందుకు నాఫ్కో సంస్థ ముందుకు వచ్చింది.
దుబాయిలో మంత్రి కేటీఆర్ పర్యటన విజయవంతంగా ప్రారంభమైంది. తన పర్యటనలో భాగంగా పలు కంపెనీల ప్రతినిధులతో మంత్రి సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి భారీ పెట్టబడితో మంత్రి కేటీఆర్ తన పర్యటనను ప్రారంభించారు. అగ్నిమాపక సామాగ్రి తయారీలో ప్రపంచ వ్యాప్తంగా పేరు పొందిన యూఏఈ దిగ్గజ సంస్థ నాఫ్కో కంపెనీ తెలంగాణలో రూ.700 కోట్లు పెట్టుబడిగా పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఈ మేరకు మంగళవారం మంత్రి కేటీఆర్‌తో జరిగిన సమావేశంలో కంపెనీ సీఈవో ఖాలిద్ అల్ ఖతీబ్ ప్రతినిధి బృందం సమావేశమైంది. తెలంగాణ రాష్ట్రంలో తమ అగ్నిమాపక సామాగ్రిని తయారు చేయనున్నట్లు సంస్థ తెలిపింది. ఇందులో భాగంగా 700 కోట్లు రూపాయల భారీ పెట్టుబడిని పెడుతున్నట్లు తెలిపింది. తెలంగాణతో పాటు భారతదేశం విస్తృతంగా

..మిగతా | 2 | లో

## మరో 3 రోజులు విస్తారంగా వర్షాలు..

### అప్రమత్తంగా ఉండాలి... కలెక్టర్లకు సీఎస్ శాంతికుమారి ఆదేశం



**హైదరాబాద్,విశాలభారతి:**
మరో మూడు రోజుల్లో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు పడతాయన్న వాతావరణ శాఖ సూచన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారి ఆదేశించారు. ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎస్.. జిల్లాల్లో పరిస్థితులపై ఆరా తీశారు. డీజీపీ అంజనీకుమార్‌తో పాటు

..మిగతా | 2 | లో



## డేంజర్ లో డెమోక్రసీ

- బీజేపీ, బీఆర్‌ఎస్ ఒక్కటై కుట్రలు
- సెప్టెంబర్ 17 కోసం పరేడ్ గ్రౌండ్ర్ అడిగాం
- కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయి
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

2 లో

## అధిష్ఠానానికి సిగ్నల్ అందింది,అది చాలు

- ప్రజా జీవితంలోనే ఉంటా
- ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య
- కాంగ్రెస్ నేత వినయ్ భాస్కర్ తో భేటీ

**హైదరాబాద్,విశాలభారతి:**
జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్లో రాజకీయం రోజురోజుకు రాజుకుంటోంది. నియోజకవర్గ రాజకీయాల్లో రోజుకో కీలక మలుపు చోటుచేసుకుంది. ఇటీవలే రాజయ్య కాంగ్రెస్ లో చేరతారనే ఊహాగాణాలు వినిపించిన విషయం తెలిసిందే. ఇంతలోనే రాజయ్యను ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ ఇవాళ కలిశారు. హనుమకొండలో స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను కలిసి కాసేపు ముచ్చటించారు. సోమవారం రోజున కాంగ్రెస్ సీనియర్ నేత.. మాజీ ఉప ముఖ్యమంత్రి



..మిగతా | 2 | లో

# ఉదయనిధి వర్సెస్ హిందూ సనాతన ధర్మం

మొదటిపేజీ తరువాయి

ఆయన తరం కాదన్ని చురకలెట్టారు. ఆయోధ్యకు చెందిన ఓ హిందూ ధర్మ కర్త ఉదయనిధి తలకు వెల కట్టారు. ఉదయనిధిని తలను తెచ్చేందుకు ఎవరూ ముందుకు రాకపోతే తానే ఓ తల్వార్ ను సిద్ధం చేసినట్లు.. దానితోనే ఉదయనిధిని తల తొలగిస్తాని చెబుతున్నారు.

**క్షమాపణ చెప్పాలి: పురంధరేశ్వరి**

ఉదయనిధి వ్యాఖ్యలపై ఏపీ బీజేపీ చీఫ్ పురంధరేశ్వరి స్పందించారు. కేవలం మైనర్టీ ఓట్ల కోసమే సనాతన ధర్మం పై ఉదయనిధి నోరు పారేసుకున్నారని ఆరోపించారు. ఉదయనిధికి కార్తీక్ చిదంబరం కుడా మద్దతు తెలపడాన్ని తప్పుపట్టారు. గతంలో జాతీయ నేత కూడా హిందూ ధర్మం పై మాట్లాడి తన విలువను కోల్పోయారని గుర్తు చేశారు. సమాజానికి కులం ప్రమాదకరం అని చెప్పడాన్ని తీవ్రంగా ఖండించారు. సనాతన ధర్మంపై ఇలా తీవ్రంగా మాట్లాడడం సరికాదని హెచ్చరించారు. మైనార్టీ ఓట్ల కోసం దారుణమైన వ్యాఖ్యలు చేశారని ఖండించారు. దేశం రాజకీయాలు నేతల సొత్తు కాదని గుర్తు చేశారు. రాజకీయ బలంతో అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఉదయనిధి తల్లి దుర్గా స్టాలిన్ కుమారుడి కోసం ఎన్ని దేవాలయాలకు వెళ్లిందో అడిగి తెలుసుకోవాలని సూచించారు. హిందూ సనాతన ధర్మాన్ని దూషిస్తే నీ తల్లిని దూషించినట్లేని హెచ్చరించారు. హిందూవులకు ఉదయనిధి క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.

**మతాలు, కులాలను రాజకీయం చేయవద్దు**

తాత్కాలిక రాజకీయ లబ్ధి కోసం మతాలు, కులాలను రాజకీయం చేయవద్దు. ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశంతో రాజకీయాల్లోకి రావడం మంచిదే కానీ మతాలు, కులాల మధ్య చిచ్చుపెట్టే విధానం మాత్రం సరికాదు. ఇలాంటి రాజకీయాలు సమాజంను, ప్రజలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. కాబట్టి రాజకీయనేతలైనా, సాధారణ వ్యక్తులైనా సరే ఇటువంటి వ్యాఖ్యలు చేసే ముందు ఆలోచన చేయాలి. నోరుజారకుండా చూసుకోవాల్సిన అవసరం ఉంది. లేదంటే సమస్యలు కొని తెచ్చుకున్నవారే అవుతారని ఇలా భిన్నమైన రీతిలో పలువురు సోషల్ మీడియా వేదికగా అభిప్రాయ పడుతున్నారు.

# బండి సంజయ్ పై హైకోర్టు ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి

పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. ఈ మేరకు క్రాస్ ఎగ్జామినేషన్కు బండి సంజయ్ హాజరయ్యేందుకు గడువు ఇవ్వాలని ఆయన తరఫున న్యాయవాది కోర్టును కోరారు. పలుమార్లు గడువు కోరడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఎన్నికల పిటిషన్లు 6 నెలల్లో తేల్చాల్సి ఉన్నందున విచారణను ముగిస్తామని హైకోర్టు చెప్పడంతో.. ఈ నెల 12వ తేదీన బీజేపీ నేత బండి సంజయ్ హాజరవుతారని ఆయన తరఫున న్యాయవాది కోర్టును అభ్యర్థించారు. అయితే క్రాస్ ఎగ్జామినేషన్కు హాజరుకావాలంటే సైనిక సంక్షేమ నిధికి బండి సంజయ్ రూ.50 వేలు చెల్లించాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 20వ తేదీకి వాయిదా వేసింది.

# అసెంబ్లీ కార్యదర్శితో డీకే అరుణ భేటీ

మొదటిపేజీ తరువాయి

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. కేంద్ర ఎన్నికల సంఘం ఆర్డర్ కాపీని అసెంబ్లీ కార్యదర్శికి ఈరోజు (మంగళవారం) డీకే అరుణ అందజేశారు. అనంతరం బీజేపీ నేత మాట్లాడుతూ.. 2018 ఎన్నికల్లో గద్వాల ఎమ్మెల్యే తప్పుడు అఫిడవిట్ ఇచ్చారని.. దీనిపై నేను హైకోర్టుకు వెళ్లానని అన్నారు. కృష్ణమోహన్ రెడ్డి ఎమ్మెల్యే ఎన్నిక చెల్లదని తనను ఎమ్మెల్యేగా పరిగణించాలని కోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు. హైకోర్ట్ తీర్పు అమలు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. రాష్ట్ర గెజిట్ లో పబ్లిష్ చేయాలని ఆదేశించిందని చెప్పారు. కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆర్డర్ కాపీని అసెంబ్లీ కార్యదర్శికి అందజేశానని అన్నారు. తన ప్రమాణ స్వీకారానికి ఏర్పాటు చేయాలని కోరానని.. స్పీకర్‌కు ఫోన్ చేశాను అందుబాటులోకి రాలేదన్నారు. తీర్పు వచ్చి 15రోజులైనా ఇంకా తనకు న్యాయం జరగలేదన్నారు. స్పీకర్ నుంచి సానుకూలంగా స్పందన వస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. హైకోర్ట్ ను కృష్ణమోహన్ రెడ్డి లెక్క చేయలేదని.. న్యాయస్థానం నుంచి నోటీస్ రాలేదనడం తప్పన్నారు. హైకోర్ట్ కౌంటర్ వేయకుండా సుప్రీంకు వెళ్లడం న్యాయం కాదన్నారు. ఉద్దేశ పూర్వకంగానే కృష్ణమోహన్ రెడ్డి కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని డీకే అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తెలంగాణకు మరో భారీ పెట్టుబడి

మొదటిపేజీ తరువాయి

అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అగ్నిమాపక సామాగ్రి, అగ్నిమాపక సేవల అవసరం రానున్న భవిష్యత్తులో భారీగా పెరుగుతుందని విశ్వాసం తమకుందని నాఫ్కో తెలిపింది. తెలంగాణలో ఏర్పాటు చేయనున్న అగ్నిమాపక సామాగ్రి తయారీ ప్లాంట్ భారతదేశ డిమాండ్‌కు సరిపోతుందని నాఫ్కో కంపెనీ సీఈవో విశ్వాసం వ్యక్తం చేశారు.దీంతో పాటు తెలంగాణలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్‌తో కలిసి అంతర్జాతీయ స్థాయి ఫైర్ సేఫ్టీ ట్రైనింగ్ అకాడమీ ఏర్పాటు చేయాలన్న మంత్రి కేటీఆర్ ప్రతిపాదనకు కంపెనీ అంగీకారం తెలిపింది. ఈ ట్రైనింగ్ అకాడమీ ద్వారా దాదాపు 100పైగా దేశాలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న తమ సంస్థ నైపుణ్యాన్ని, అగ్నిమాపక శిక్షణను తెలంగాణ కేంద్రంగా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి కేటీఆర్‌కు సంస్థ సీఈవో తెలియజేశారు.

# మరో 3 రోజులు విస్తారంగా వర్షాలు..

మొదటిపేజీ తరువాయి

వివిధ శాఖల ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు. వర్షాల కారణంగా ఇప్పటికే వివిధ జిల్లాల్లోని చెరువులు, కుంటలు నిండి ఉన్నాయని.. ఆయా చెరువులకు గండ్లు పడకుండా తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉధృతంగా ప్రవహించే కాజ్ వేలు, కల్వర్టులు, వంతెనల వద్ద ముందు జాగ్రత్త చర్యగా తగిన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. భారీ వర్షాలు, వరదలతో జరిగే నష్టాన్ని నివారించేందుకు సంబంధిత మండల స్థాయి రెవెన్యూ, పంచాయతీరాజ్, తదితర అధికారులతో తరచూ టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించాలని చెప్పారు. అన్ని కలెక్టరేట్లలో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాలన్నారు. వర్షాలు, వరద ప్రభావిత ప్రాంతాల్లో తగిన సహాయక చర్యల కోసం స్థానిక అగ్నిమాపక, పోలీసు బృందాలను మోహరించాలని సీఎస్ సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి సహాయక శిబిరాలు ఏర్పాటు చేసి.. ఆహారం, మంచినీరు, వైద్యం తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్లను ఆదేశించారు

# డేంజర్ లో డెమోక్రసీ

**విశాలభారతి, హైదరాబాద్:** దేశ రాజకీయాల్లో పరిణామాలు వేగంగా మారుతున్నాయని, సెప్టెంబర్ 17న ఐదు గ్యారంటీలను ప్రకటించాలని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీకి విజ్ఞప్తి చేశామని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ మన విజ్ఞప్తి మేరకు సీడబ్ల్యూసీ సమావేశాలను హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నందుకు అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని బీజేపీ ప్రమాదం అంచున నెట్టేసిందని విమర్శించారు. మనమంతా 16, 17, 18 ఈ మూడురోజుల కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం కేసీ వేణుగోపాల్ వచ్చి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహిస్తారన్నారు. 17వ తేదీ సాయంత్రం పరేడ్ గ్రౌండ్ లో 10 లక్షల మందితో గొప్ప బహిరంగ సభ నిర్వహిద్దామన్నారు. ఆ రోజు సాయంత్రం 4 గంటలకు జరిగే సభలో సోనియా గాంధీ 5 గ్యారంటీలను ప్రకటిస్తారని తెలిపారు. ఈ సభ ద్వారా కాంగ్రెస్ దేశానికి గొప్ప సందేశాన్ని ఇవ్వనుందని, పరేడ్ గ్రౌండ్‌లో సభకు అనుమతి కోసం సెప్టెంబర్ 2న డిఫెన్స్ వారికి లేఖ ఇచ్చామని రేవంత్ రెడ్డి చెప్పారు. కానీ పరేడ్ గ్రౌండ్ ఇవ్వకుండా బీఆర్ఎస్, బీజేపీలు కుట్ర పన్నుతున్నాయని ఆరోపించారు. పరేడ్ గ్రౌండ్‌లో సభ పెడతామంటూ కిషన్ రెడ్డి చెప్పడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఈ సమావేశంలో తీర్మానం చేసి ఈ కుట్రను తిప్పికొట్టాలన్నారు. ప్రభుత్వమే కుట్రదారుగా మారడం దారుణమన్నారు. ఎస్పీజీ భద్రత ఉన్న నేతలు వచ్చినప్పుడు విజ్ఞతతో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు. రెండవ అప్షన్‌గా ఎల్బీ స్టేడియంను అనుమతి కోరుతూ ప్రభుత్వానికి లేఖ రాశామన్నారు. అయినా బీఆర్ఎస్ (BRS), బీజేపీ కుట్ర చేసి అనుమతి ఇవ్వకున్నా.. కార్యక్రమం వాయిదా వేసేది లేదని, ఔటర్ బయట కూడా సభను ఏర్పాటు చేసుకోవడానికి కార్యాచరణ తీసుకోవాలన్నారు. 17న సోనియా గాంధీ ఇచ్చే 5 గ్యారంటీలను 18వ తేదీ నుంచి ప్రజలకు వివరించే కార్యక్రమం తీసుకుంటున్నామన్నారు.

# జానయ్య హత్యకు జగదీశ్ రెడ్డి సుపారీ

- అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్రమ కేసులు పెట్టిస్తుండు
- మంత్రి జగదీశ్‌రెడ్డి కనుసన్నల్లోనే పోలీసు కేసులు
- మంత్రి భూ కబ్జాలపై విచారణ జరపాలి
- జానయ్యపై పెట్టిన కేసులే ఆయనపై కూడా పెట్టాలి
- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో :** అధికారాన్ని అడ్డుపెట్టుకుని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి నల్లగొండ జిల్లా మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ (డీసీఎంఎస్), బీసీ నేత వట్టే జానయ్య యాదవ్ హత్యకు కుట్ర పన్నారని, కోటి రూపాయలు సుపారీ కూడా చెల్లించారని బీఎస్పీ స్టేట్ చీఫ్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. మంగళవారం సూర్యాపేటలోని గాంధీనగర్ లో వట్టే జానయ్య తల్లి ఐలమ్మను పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జానయ్యను చంపేందుకు మంత్రి గతంలో ఉగ్గం బుచ్చిరాములకు ఎకరం భూమి, కోటి రూపాయల సుపారీ చెల్లించారని ఆరోపించారు. దీని వెనుక మంత్రితో సహా, సీఎం కేసీఆర్ హస్తం కూడా ఉందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన నాయకులను రాజకీయంగా ఎదగకుండా మంత్రి కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. బహుజన వర్గాలకు చెందిన నాయకులను రాజకీయంగా ఎదుర్కోలేకే మంత్రి జానయ్య యాదవ్ పై అక్రమ కేసులు నమోదు చేయిస్తున్నారని ఆరోపించారు. వట్టే జానయ్య చేసినవి అక్రమాలైతే అందులో మంత్రి జగదీశ్ రెడ్డి హస్తం లేకుండా ఉంటదా? అని అనుమానం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో 9 ఏళ్లుగా ఉన్న వట్టే జానయ్య అక్రమాలు ఇంతకాలం మంత్రి జగదీశ్ రెడ్డికి కనపడలేదా? అని ప్రశ్నించారు. వట్టే జానయ్యపై పెట్టిన కేసులే మంత్రి జగదీశ్ రెడ్డి పై కూడా పెట్టాలని డిమాండ్ చేశారు. బహుజన వీరులు సర్దార్ పాపన్న, పండుగ సాయన్న, తెలంగాణ గాన కోకిల బెల్లి లలిత హత్య చేసినట్లే జానయ్యను హత్యకు మంత్రి కుట్రపన్నారని ఘాటుగా విమర్శించారు. బహుజనులు రాజకీయంగా ఎదుర్కోలేక మంత్రి తప్పుడు కేసులు నమోదు చేయిస్తున్నారని ఆరోపించారు. బహుజనులపై తప్పుడు కేసులు బనాయిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ సిగ్గుతో తలదించుకోవాలన్నారు. బీఆర్ఎస్ నేతల భూ కబ్జాలపై ప్రభుత్వం విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రెడ్డి, వెలమ కులాలకు చెందిన నాయకులే ఆధిపత్యం చెలాయిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో వీరిని ఓడించాలని పిలుపునిచ్చారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నాయకులు ఎప్పటికీ రెడ్డీల చెప్పు చేతుల్లోనే ఉండాలా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ నేతలు బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. పోలీస్ అధికారులు మంత్రి చేతుల్లో కీలు బొమ్మలుగా మారారని విమర్శించారు. ఎటువంటి ఆధారాలు లేకుండానే జానయ్యపై మంత్రి ప్రోద్బలంతో అక్రమ కేసులు నమోదు చేశారన్నారు. కేసీఆర్ పాలన పోలీసు వ్యవస్థను పతనావస్థకు దిగజార్చారని, 26 ఏళ్ల పోలీసు ఉద్యోగంలో ఎన్నడూ ఇలాంటి నియంత పాలన చూడలేదని వాపోయారు. పోలీస్‌అధికారులు అధికార పార్టీలకు బానిసలుగా మారొద్దని హితవు పలికారు.

**కాందిశీకుల భూముల కబ్జా వెనుక కాందిశీకుల హస్తం**

చౌటుప్పల్ పరిధిలోని దండు మల్కాపూర్ లో రూ.600 కోట్లు విలువైన కాందిశీకుల భూములు కబ్జా వెనుక మంత్రి హస్తం ఉన్నట్లు ఆర్ఎస్పీ ఆరోపించారు. జానయ్య పై అక్రమంగా కేసులు పెట్టిన పోలీసులు కాందిశీకుల భూములు కబ్జా చేసిన మంత్రి జగదీశ్ రెడ్డిపై కేసులు పెడతారా? అని పోలీసులను ప్రశ్నించారు. నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి బీసీ నేత పిల్లి రామరాజును వేధిస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ మాఫియా గ్యాంగ్ తో బీఆర్ఎస్ పార్టీలో పని చేసే బహుజన నాయకులకు ప్రాణహాని ఉందన్నారు. అక్రమ కేసులతో బహుజనుల గొంతులు నొక్కలేరన్న ఆయన రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బహుజన విప్లవం రాబోతుందన్నారు. బీసీలను బానిసలుగా చేసే ఆధిపత్య పార్టీల నేతలను వచ్చే ఎన్నికల్లో ఓడించాలన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో పనిచేసే బీసీ నేతలు తిరుగుబాటు చేసి బీఎస్పీలో చేరాలని కోరారు. సీఎం కేసీఆర్ పెట్టే కులాల ఆత్మీయ సమ్మేళనలాను బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు.

### తనపై తప్పుడు ఆరోపణలు

జర్నలిస్టుల ముసుగులో తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. ఎవ్వరితో ఒప్పందం చేసుకోలేదన్న ఆయన 99 శాతం బహుజనులతో ఒప్పందం చేసుకున్నానని దమ్ముంటే అడ్డుకోవాలని జర్నలిస్టులను హెచ్చరించారు. జానయ్య కుటుంబాన్ని పరామర్శకు వెళ్లిన బీఎస్పీ నేతలను హైదరాబాద్‌నుంచి సూర్యాపేట వరకు టోల్ ప్లాజాల వద్ద పోలీసులు అడ్డుకొని అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. రాబోయే ఎన్నికల్లో మంత్రి జగదీశ్ రెడ్డి ఓడిపోవడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ డా.వెంకటేశ్‌చౌహాన్, ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్, రాష్ట్ర కార్యదర్శి అబ్బేందర్, జిల్లా అధ్యక్షుడు బుడిగే మల్లేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అధిష్ఠానానికి సిగ్నల్ అందింది,అది చాలు

మొదటిపేజీ తరువాయి

దామోదర్ రాజనరసింహతో రాజయ్య భేటీ తరువాత.. వినయ్ భాస్కర్ ఆయనను కలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. రాజయ్యను బుజ్జగించేందుకు కలిశారన్న ప్రచారం జోరుగా జరిగింది. అయితే ఇది సాధారణ భేటీ తప్ప దీనికి రాజకీయ ప్రాధాన్యం లేదని వినయ్ భాస్కర్ స్పష్టం చేశారు. టీచర్స్ సందర్భంగా రెండు సంఘాలు ఇద్దరిని పిలిచాయని.. అందుకే కలిశానని తెలిపారు. బీఆర్ఎస్పై రాజయ్య సంతృప్తిగానే ఉన్నారని వినయ్ భాస్కర్ అన్నారు తెలిపారు. స్టేషన్ ఘన్పూర్ టిక్కెట్ రాకపోవడం బాధగా ఉన్నా.. అందరి మద్దతు పొందుతున్నందుకు సంతోషంగా ఉందని చెప్పారు. మాదిగలు జాగృతమయ్యారన్న సంకేతం అధిష్ఠానం కూడా గుర్తించిందని తెలిపారు. తాను ప్రజా జీవితంలోనే ఉంటానని పునరుద్ఘాటించారు.



# ఓవైసీకి భయపడే కేసీఆర్ విమోచన దినోత్సవం జరపట్లే

**- ఉత్సవాలు కూడా జరుపుకోలేని దౌర్భాగ్య స్థితి: కిషన్ రెడ్డి**

హైదరాబాద్,విశాలభారతి: ఓవైసీకి భయపడే సీఎం కేసీఆర్ తెలంగాణ విమోచన దినోత్సవం కార్యక్రమం చేయడంలేదని బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి విమర్శించారు. మేరీ మాటీ మేరా దేశ్ కార్యక్రమం సందర్భంగా ఇవాళ కవాడిగూడలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో గెలవక ముందు కేసీఆర్ అధికారకంగా నిర్వహిస్తామం అన్నారని, తెలంగాణ వచ్చిన తర్వాత అధికారంలోకి వచ్చి ఇప్పుడు మాట తప్పారని అన్నారు. మనకు నిజాం నియంతృత్వం నుంచి విమోచనం జరిగిన రోజు నాడు మనం ఉత్సవాలు కూడా జరుపుకోలేని దౌర్భాగ్య స్థితిలో మన ప్రాంతం ఉందన్నారు. ఈ సారి కూడా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని సెప్టెంబర్ 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోనే అధికారికంగా ఘనంగా నిర్వహిస్తామన్నారు.



# ప్రపంచంలోని వృత్తులన్నింటిలో ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది

**ప్రైవేట్ టీచర్ల ఫోరం నియోజకవర్గం అధ్యక్షుడు గోపగాని లింగమూర్తి**

**తుంగతుర్తి, విశాల భారతి :** సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఉన్నతమైనదని,విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో వారి కృషి ఎనలేనిదని,నవసమాజ నిర్మాణానికి గురువులే వారధులు అని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గోపగాని లింగమూర్తి అన్నారు.మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. సమాజ శ్రేయస్సు ప్రధాత ఉపాధ్యాయుడేనని అన్నారు. ప్రపంచంలోని వృత్తులన్నింటిలో ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని, మంచి సమాజాన్ని నిర్మించడంలో ఉపాధ్యాయులే కీలకమని అన్నారు. త్రిమూర్తులంతా ఒకటైన రూపం,తల్లిదండ్రుల తర్వాత స్థానం పొందిన విశిష్ట వ్యక్తిత్వం,మట్టిలోని మాణిక్యాలను వెలికి తీసి అజ్ఞానపు తిమిరాలను తరిమికొట్టే వ్యక్తి గురువు అన్నారు. నవమాసాలు అమ్మకడుపులో ఉండి... ఓ మూడు సంవత్సరాలు తండ్రి వేలుపట్టి నడిచిన తర్వాత మనమంతా అడుగు పెట్టే తొలిమజిలీ పాఠశాల... మన ఉజ్వల భవిష్యత్తుకు తల్లి గర్భంలోనూ,తండ్రి లాలనలోనూ పడిన బీజాన్ని మహావృక్షంగా మార్చే బాధ్యత గురువుదే.. అందుకే గురువు అంటే మనిషి మాత్రమే కాదు,మానవ రూపంలో ఉన్న దైవం అంతటి విశిష్టత ఉన్న గురువులను గౌరవించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఈ సందర్భంగా అజ్ఞాన అంధకారంలో ఉన్న నాకు ,జ్ఞానం అనే వెలుగునిచ్చి,నా జీవితానికి మార్గం చూపిన నా గురువులకు, మరియు సమాజాన్ని నిర్మించే పరిశ్రమలో శ్రామికులుగా తన జ్ఞానాన్ని,శక్తిని చివరకు తమ జీవితాలను ధారపోస్తున్న, నాతోటి సహచర గురువులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# త్వరలో కేసీఆర్ కూడా చంద్రబాబును తరిమికొట్టబోతున్నారు

**- ఏపీ పర్యాటక శాఖ మంత్రి రోజా**



**విశాలభారతి, ఏపీ బ్యూరో:** తిరుపతి మహతి కళాక్షేత్రంలో గురుపూజోత్సవ వేడుకల్లో ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి రోజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యారంగంలో అనేక మార్పులను సీఎం జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చారన్నారు. ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులు ఎక్కువగా మొగ్గు చూపేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. మాజీ మంత్రి నారాయణ రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆరోపించారు. గురువుల్లోనే కళంకితుడు నారాయణ అని, కలెక్షన్ కింగ్ చంద్రబాబు అంటూ వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్‌కు చంద్రబాబు రాజకీయ గురువన్నారు. రాష్ట్రాన్ని ఏ విధంగా దోచుకోవాలో పవన్ కళ్యాణ్‌కు నేర్పుతున్న గురువు చంద్రబాబు అంటూ విమర్శించారు. చంద్రబాబుకు బినామీ రాజధాని అమరావతి అని మంత్రి దుయ్యబట్టారు. వేల కోట్ల రూపాయల అక్రమార్జన చంద్రబాబు ఇంట్లో ఉందన్నారు. రెండు ఎకరాల చంద్రబాబు 2 వేల కోట్ల రూపాయలను ఎలా సంపాదించారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలు కళ్ళు తెరిచారని, చంద్రబాబు అబద్ధపు మాటలను నమ్మడం లేదన్నారు. త్వరలో కేసీఆర్ కూడా చంద్రబాబును తరిమికొట్టబోతున్నారన్నారు. ఈడీ, సీబీఐలు విచారణ జరిపి చంద్రబాబు, లోకేశ్‌లను అరెస్టు చేయాలని మంత్రి రోజా వ్యాఖ్యలు చేశారు.



# సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనది

**మహబూబాబాద్/ తొర్రూరు , విశాల భారతి :** సమాజ పురోగతిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని మైనార్టీ గురుకులాల ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ తనుగుల శ్రీనివాస్ అన్నారు. తొర్రూర్ పట్టణ కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ పి. వనజ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ప్రస్తుతం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గురువుల పాత్ర పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.... తల్లిదండ్రులు జన్మనిస్తే.. భవిష్యత్తును ఇచ్చేది గురువేనని తెలిపారు.విద్య ద్వారానే మానవ వనరులు అభివృద్ధి చెందుతాయని, తద్వారా బంగారు తెలంగాణ సాధించవచ్చనే గొప్ప లక్ష్యంతో సీఎం కేసీఆర్ తెలంగాణలో విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యధిక గురుకులాలు పెట్టి, నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల సంక్షేమం, అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలు ఉత్తమ ఫలితాలను ఇస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ శ్రీవిద్య ఆలూరి, మాజీ కోఆర్డినేటర్ శ్రీదేవి, ఉపాధ్యాయులు రేణుక, రజిని, జ్యోతి, జీనత్, మాధవి, సునీత, రూప, కరుణ, మేరీ, సౌమ్య, రుబీనా, ఫాతిమా, ఉమా, స్వప్న, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

మీకు వత్తిడి లేని జర్నలిజంపై ఆసక్తి ఉందా..? అయితే మీకు ఆ అవకాశాన్ని మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహనతో కూడిన అనుభవం ఉంటే చాలు.. సమాజహితమే లక్ష్యంగా వెలువడి, ఎంతో నిబద్ధతతో తక్కువ కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న 'విశాల భారతి' తెలుగు దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది. ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.

సంప్రదించవలసిన నంబర్లు
ఫోన్ : 85004 62531,99084 15381
మెయిల్ : ashokvbnews@gmail.com

విశాల భారతి
vishalabharathi
Telugu Daily
బుధవారం,06.09.2023 | హైదరాబాద్



## ఎమ్మెల్యే భగత్ వెంటే మాపయనం

**మాల మహానాడు సంఘం నేతలు**

**హాలియా, విశాలభారతి :** నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ వెంటే మా పయనం అని హాలియా మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీనరసింహ స్వామి గార్డెన్ లో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు యనమల సత్యం ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థాయి మాల సామాజిక వర్గానికి చెందిన ముఖ్య నేతలంతా సమావేశం నిర్వహించి మాలలంతా తీర్మానించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు అనేక రకాల సంక్షేమ పథకాలతో పాటు సముచిత గౌరవం దక్కాలంటే వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు సైనికులుగా పనిచేసి మనతోపాటు మన చుట్టూ ఉన్న వారందరిని కలుపుకొని నోముల భగత్ ను ఎమ్మెల్యేగా మరొకసారి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కామెర్ల జానయ్య, మాల మహానాడు రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి జంగాల లక్ష్మమ్మ, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు లకుమాల మధుబాబు, బైరం కృష్ణ, పురం వేణు, లకుమాల లింగయ్య, కామల్ల శేఖర్, సల్యాది నగేష్, కామల్ల రాములు, చింతమల్ల పాండురంగయ్య, బైరం శ్రీనివాస్, సామ వెంకట రాములు, మల్లేష్, మద్దురి శ్రీను, చింతమల్ల రవి, బైరం నరసింహ మరియు మాల మహానాడు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.








# చెలరేగిన మద్యం మాఫియా

- గుడికి ఇరువైపులా మద్యం షాపులు
- భక్తులకు అంతరాయం
- గల్లీకో బెల్ట్ షాప్
- కోట్లకు పడగెత్తిన బినామీలు
- నోరు మెతపని ఎక్సైజ్ శాఖ.
- చట్టాలకు తూట్లు

**భద్రాచలం, విశాల భారతి:** భద్రాచలం పట్టణంలో మద్యం మాఫియా పెట్రేగిపోతుంది విచ్చలవిడిగా మద్యాన్ని బెల్ట్ షాపులకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు భద్రాచలంలో ప్రత్యేకమైన ప్రాంతం ఇక్కడ రాములోరికి దక్షిణ అయోధ్యగా పిలవబడే ఆధ్యాత్మిక ప్రదేశం సుదీర్ఘ ప్రాంతాల నుంచి భక్తులు భద్రాచలం పుణ్యక్షేత్రమని సందర్శించేందుకు అత్యధిక శాతం ప్రజలు ఈ ప్రాంతానికి వస్తుంటారు. దశాబ్ద కాలం నుండి ఈ ప్రాంతానికి ఉన్నతమైన ప్రదేశంగా భక్తులు ఇక్కడికి వస్తే పుణ్యం వస్తుందని భావిస్తారు. కానీ వారి భక్తికి అంతరాయం కలిగించే విధంగా ఇక్కడ మద్యం వ్యాపారం ఎరులై పారుతుంది భక్తి పరవశం పొంగే ఈ ప్రాంతాన్ని బీరు బాటిల్స్ పొంగే ప్రాంతంగా చిత్రీకరిస్తున్నారు ఇక్కడ మద్యం వ్యాపారస్తులు పిచా చట్టం ప్రకారం గిరిజనులు మద్యం టెండర్లు పాడుకుంటారు కానీ దాని ఎనుక ఓ బడా వ్యాపారస్తులు ఆ టెండర్ ను చేజిక్కించుకుంటారు గిరిజనులను బినామీలుగా ఉంచి వారి వ్యాపారానికి రంగం సిద్ధం చేసుకుంటారు బడి గుడి అనే వ్యత్యాసం లేకుండా ఎక్కడ పడితే అక్కడ హైవేల మీద మద్యం వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు చర్ల రోడ్డు హైవే రోడ్డు కావడం వలన రోడ్డుకు ఇరువైపులా మద్యం షాపులు ఏర్పాటు చేయటం వలన భారీ వాహనాలకు బాటసారులకు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మందుబాబులు తాగి గ్రూపులు కట్టి బ్యాచిల్ బ్యాచిలుగా కొట్టుకోవడం వలన ఆ ప్రాంతమంతా అల్ల కల్లోలంగా మారుతుంది అక్కడే శ్రీ రామ గాయత్రి గుడి మహిళలు ఎక్కువగా ఆ గుడికి వస్తారు కానీ ఎక్కడ చూసినా తాగి పడేసిన మద్యం బాటిళ్లు దర్శనమిస్తుంటే భక్తులు మనోవేదనకు గురవుతున్నారు ఈ మందుబాబుల వలన ఆ గుడికి వచ్చే వారి సంఖ్య తగ్గిపోయింది ఇవన్నీ తెలిసిన మద్యం శాఖ నోరు మెదపదు సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకోరు. భద్రాచలం ప్రాంతం మొత్తంగా బెల్ట్ షాపుల పరంపర కొనసాగుతా ఉంది రాములోరి గుడికి వెళితే పుణ్యం వస్తుందో లేదో దేవుడెరుగు కానీ ఏ కాలనీ వెళ్లిన మద్యం దొరకని గల్లీ ఉండదంటే అతిశయోక్తి కాదు కాసులకు కక్కుర్తి పడి భద్రాచలం పట్టణానికి ఉన్న అపారమైన కీర్తిని ప్రజల ఆరోగ్యాన్ని బుగ్గిపాలు చేస్తున్నారు ఎక్కువగా యువత తాగి కొట్టుకుంటూ అల్లర్లు చేస్తూ వారి భవితవ్యాన్ని పాడు చేసుకుంటున్నారు తెలంగాణ వస్తే మద్యం నిషేధిస్తానని చెప్పిన కేసీఆర్ ప్రభుత్వం మద్యం పైన ఎక్కువ దృష్టి పెట్టి డబ్బులు గుంజుకోటం. పట్ల ప్రజల మీద ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుంది భద్రాచలం ఏజెన్సీ ప్రాంతం లో పీసా చట్టం ప్రకారం గిరిజనులే వ్యాపారాలు చేసి ఆర్థిక పరమైన పరిపుష్ని కలిగే విధంగా చట్టాలను రూపొందిస్తే ఇక్కడ దానికి భిన్నంగా వ్యవహారాలు సాగటం గమనార్థం చట్టాలు ఉన్నా కూడా అవి ఆచరణకి నోచుకోపోవటం వలన మద్యం వ్యాపారుల ఆగడాలు రోజురోజుకీ పెచురిల్లుతున్నయ్ రాములోరి నడయాడిన ప్రాంతమని దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన ప్రదేశాన్ని మద్యం మయం చేసి తాగుబోతులకు అడ్డగా మార్చారని. స్థానిక ప్రజలు ఆవేదన చెందుతున్నారు ఇప్పటికైనా ఎక్సైజ్ ఉన్నత అధికారులు పరిశీలన చేసి భద్రాచలంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న మద్యం బెల్ట్ షాపులను అరికట్టాలని. గుడికి బడికి పరిసర ప్రాంతాల్లో ఉన్న షాపులను తొలగించాలని భద్రాచలం ఔన్నత్యాన్ని కాపాడాలని తాగి బోర్లాడుతున్న యువకులను రక్షించాలని. భద్రాచలం ప్రజానికం తెలిపారు.



## ముదిరాజ్ లకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

**కొండ కిరణ్ ముదిరాజ్**

**తుంగతుర్తి, విశాల భారతి :** ఇటీవల కాలంలో కురిసిన వర్షాలకు తుంగతుర్తి నియోజకవర్గంలో గల చెరువులు,కుంటలు అధిక మొత్తంలో తేగి ముదిరాజ్ మత్స్యకారులకు తీవ్ర నష్టం వాటిల్లిందని వారికి ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (మేపా) తుంగతుర్తి మండల అధ్యక్షులు కొండ కిరణ్ ముదిరాజ్* అన్నారు. అదేవిధంగా గత సంవత్సరం కూడా 40.80 ఎంఎం సైజ్ లో ఉండే చేప పిల్లల్ని పంపిణీ చేయాల్సి ఉండగా నాసిరక చేప పిల్లల్ని ఇవ్వడమే కాకుండా ఆలస్యంగా నవంబర్ డిసెంబర్ నెలలో పంపిణీ చేయడం వలన మత్స్యకారులకు తీవ్ర నష్టం వాటిల్లిందని ,ఇప్పటికైనా ఆగస్ట్. సెప్టెంబర్ నెలలో* పంపిణీ చేయాలి అని, *టెండర్స్ కాంట్రాక్ట్స్ లలో అవినీతి లేకుండా చూడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మామిడి సోమన్న ముదిరాజ్, నరేష్ ముదిరాజ్,నాగరాజు ముదిరాజ్, లింగయ్య ముదిరాజ్, నాగార్జున ముదిరాజ్, నాగయ్య ముదిరాజ్,సుధాకర్ ముదిరాజ్,సందీప్ ముదిరాజ్, కొండా సుధాకర్ ముదిరాజ్, లింగయ్య ముదిరాజ్, వెంకన్న ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



## లేబర్ ఆఫీస్ ధర్నాకు తరలి వెళ్లిన భవననిర్మాణ కార్మికులు

**మోతె ,విశాల భారతి :** భవన నిర్మాణ కార్మికులందరికీ రాష్ట్ర ప్రభుత్వం మోటారు సైకిలను ఇస్తామని ప్రకటించి సంవత్సరాలు గడుస్తున్న నేటికి ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ప్రభుత్వం తక్షణమే కార్మికులందరికీ మోటార్ సైకిల్ ఇవ్వాలనిడిమాండ్ చేస్తూమంగళవారం మోతె మండల కేంద్రం నుండి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు హైదరాబాదుకు భారీగా వివిధ వాహనాలలో తరలి వెళ్లారు.సందర్భంగాభవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఒగ్గు సైదులు మాట్లాడుతూ కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి గత మూడు సంవత్సరాలుగా భవన నిర్మాణ కార్మికులందరికీ మోటార్ సైకిల్ ఇస్తామని చెప్పారని మోటారు సైకిల్ వస్తాయని ఎంతో మందిఆశతో ఎదురుచూస్తున్న భవన నిర్మాణ కార్మికులు నిరాశే మిగిలిందన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరారు. కార్డు ఉన్న ప్రతి కార్మికునికి ఇంటి నిర్మాణం కోసం పది లక్షల ఆర్థిక సహాయం ఇవ్వాలని కోరారు. 50సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికునికి 5000 రూపాయల పెన్షన్ మంజూరు చేయాలి డిమాండ్ చేశారు. హైదరాబాద్ కు తరలి వెళ్లిన వారిలో మోతె మండల కార్యదర్శి జానీ, గౌరవ అధ్యక్షులు నార్ల రంగయ్య,సహాయ కార్యదర్శి అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నుంచి అలవాల రాజా తొలగింపు



**భద్రాచలం, విశాల భారతి :** స్థానిక లంబాడి కాలనీలో జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ జిల్లా ఇంచార్జి ఏపూరి వెంకటేశ్వర్లు మాదిగ దేపంగి రమణయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జ్ లు హాజరై మాట్లాడుతూ భద్రాచలంకి చెందిన అలవాల రాజాకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి లకు ఎటువంటి సంబంధం లేదు అని చెప్పారు.భద్రాచలం మండలం టౌన్ కమిటీలను ఎన్నుకోవడం జరిగినది కావున ప్రజలు ప్రజాస్వామ్యక వాదులు రాజకీయ పార్టీలు పై విషయాన్ని గమనించి ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కోసం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉద్యమానికి సహకరించగలరని మనవి చేస్తున్నాను ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎస్పి జిల్లా నాయకులు కనుకు శ్రీనివాస్ మాదిగ తోకల దుర్గాప్రసాద్ మాదిగ కోటా రవికుమార్ మాదిగ బొక్క రాంబాబు మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు మాదిగ. ఎం అర్ పి ఎస్ నూతన కమిటీలు మండల అధ్యక్షులు దగ్గుపాటి రామకృష్ణ మాదిగ టౌన్ అధ్యక్షులు పొట్టపింజర ప్రకాష్ మాదిగ తదితరులు నాయకులు పాల్గొన్నారు.



## విద్యావంతుల తయారీలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది

**ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

**కోదాడ, విశాల భారతి :** తల్లిదండ్రులు జన్మనిస్తే, గురువులు జీవితాన్నిస్తారని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని సిసి రెడ్డి పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భారత రత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ, చింత చంద్రారెడ్డి దంపతుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి సీల్డ్ లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ సమాజంలో గురువుల పాత్ర ఉన్నతమైనదని గురువులపై ప్రతి విద్యార్థి అంకితభావంతో ఉండాలని సూచించారు. చదువు చెప్పే వారు మాత్రమే గురువులు కాదని, సన్మార్గంలో నడిపించే ప్రతి ఒక్కరూ గురువులేనన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు. విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని అన్నారు. విద్యార్థులు సమాజంలో ఉన్నతస్థాయిలో రాణించడానికి తల్లిదండ్రుల కృషి ఎంత ఉంటుందో గురువుల కృషి కూడా అంతే ఉంటుందని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ విధానాలతో నేడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు చదువుల్లోనూ, క్రీడల్లోనూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచానికి చాటుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## విత్తన కంపెనీ నుంచి రైతులకు నష్టపరిహారం

**56 మంది రైతులకు న్యాయం**

**మహబూబాబాద్/ తొర్రూరు, విశాల భారతి :** నకిలీ ఆడ మగ వరి విత్తనాలు అంటగట్టిన కంపెనీ నుంచి వినియోగదారుల సమాచార కేంద్రం చొరవతో రైతులకు నష్టపరిహారం దక్కింది. వినియోగదారుల సమాచార కేంద్రం జిల్లా కన్వీనర్ వింజమూరి సుధాకర్ ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలో బాధిత రైతులకు కంపెనీ ప్రతినిధి రాజు నుంచి పరిహారం అందజేశారు. నర్సింహులపేట మండలం పిచ్చిరాం తండాకు చెందిన భూక్య శంకర్, భూక్య రాజులు బేర్ కంపెనీ ప్రతినిధుల మాటలు నమ్మి రబీ సీజన్ లో ఆడ, మగ వరి విత్తనాలు కొనుగోలు చేసారు. ఆ సమయంలో కంపెనీ ప్రతినిధులు ఎకరానికి 12 నుంచి 15 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని నమ్మించారు. ఐదున్నర ఎకరాల్లో నాటు వేశారు. సాగు కోసం ఎకరానా రూ. 35 వేల నుంచి రూ. 40 వేల వరకు పెట్టుబడి పెట్టారు. కంపెనీ ప్రతినిధులు చెప్పిన దానికి విరుద్ధంగా ఎకరానా 3 నుంచి 4 క్వింటాలు మాత్రమే దిగుబడి వచ్చింది. 5 ఎకరాలకు సుమారు 70 క్వింటాలు రావలసిన దిగుబడి కేవలం 20 క్వింటాలు మాత్రమే రావడంతో మోసపోయిన బాధిత రైతులు వినియోగదారుల సమాచార కేంద్రం ఇన్చార్జి సుధాకర్ ను ఆశ్రయించారు. నాసిరకం విత్తనాలు అంటగట్టిన కంపెనీకి సుధాకర్ నోటీసు పంపించాడు. దీంతో స్పందించిన కంపెనీ ప్రతినిధులు ఎకరాన రూ. 40 వేలు ఇచ్చేందుకు అంగీకరించారు. నరసింహుల పేట మండలంలో మొత్తం 56 మంది రైతులకు బేర్ కంపెనీ నుంచి పరిహారం అందిందని సుధాకర్ తెలిపారు. దాంతోపాటు మరో కేసులో భవ్యశ్రీ చిట్ ఫండ్ నుంచి నెల్లికుదురు మండలానికి చెందిన మోహన్ రావుకు చిట్ ఫండ్ కంపెనీ నుంచి రూ. 13.50 లక్షల పరిహారం అందింది.



## టీచర్ల సేవలు ఎనలేనివి..

**తుంగతుర్తి , విశాలభారతి:** సమాజానికి దిక్సూచి, విద్యార్థుల మార్పు కోరుకునే వ్యక్తి ఉపాధ్యాయుడని వాసవి వనితా క్లబ్ అధ్యక్షులు బండారు వీణ వినయ్ లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో సెప్టెంబర్ ఐదు సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రిటేడ్ ఉద్యోగులకు శాలువా, మెడల్ తో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసవి వనితా క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు కేసి గుప్తా జయంతి వారోత్సవాల భాగంగా విశ్రాంతి ఉద్యోగులందరికీ సన్మానం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి వ్యక్తిని అన్ని రంగాలలో రాణించడానికి జీవితంలో స్థిరపడడానికి నాంది పలికేది ఉపాధ్యాయుడు అని, ప్రతి ఉపాధ్యాయుని గౌరవించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ అవకాశం నాకు రావడం, జీవితంలో చాలా సంతోషంగా ఉందని అన్నారు. పేద ప్రజలకు సేవలు అందించడమే వాసవి వనిత క్లబ్ లక్ష్యం అని అన్నారు. రిటైర్డ్ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు పాలవరపు సంతోష్, రవీందర్ రెడ్డి, పుల్లయ్య, ఓరుగంటి అంతయ్య, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు బండారు దయాకర్ , ఈగ లక్ష్మయ్య, మండల అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఈగ నాగన్న, మహిళా అధ్యక్షురాలు తల్లాడ సూర్య కళ, ప్రధాన కార్యదర్శి తల్లాడ శ్రీను, రిటైర్డ్ ఉపాధ్యాయులు , వాసవియాన్స్ పాల్గొన్నారు.

## చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక చేయూత


**భువనగిరి, విశాల భారతి :** బీబీనగర్ మండలంలోని నేమురగోముల గ్రామానికి చెందిన గడ్డం యాదయ్య ఇటివలే అనారోగ్యంతో మృతి చెందారు.మంగళవారం వారి కుటుంబ సభ్యులకు భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పంజాల రామాంజనేయులు గౌడ్ పరమర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి 10000/రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీబీనగర్ మండల అధ్యక్షులు సురకంటి సతిరెడ్డి, సీనియర్ నాయకులు దండెం ప్రభాకర్,నేమురగొముల గ్రామశాఖ అముధల శ్రీకాంత్ గౌడ్, సీనియర్ నాయకులు సంకురి కృష్ణ, అలేటి నర్సింగరావు, కొరిమిల్ల శ్రీకాంత్ రెడ్డి, కోలిచెలిమ మల్లేష్,బోమలపల్లీ రాజు,గడ్డం సుధాకర్,చాకలి అగాయ, గడ్డం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. పరమర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి 10000/రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీబీనగర్ మండల అధ్యక్షులు సురకంటి సతిరెడ్డి, సీనియర్ నాయకులు దండెం ప్రభాకర్,నేమురగొముల గ్రామశాఖ అముధల శ్రీకాంత్ గౌడ్, సీనియర్ నాయకులు సంకురి కృష్ణ, అలేటి నర్సింగరావు, కొరిమిల్ల శ్రీకాంత్ రెడ్డి, కోలిచెలిమ మల్లేష్,బోమలపల్లీ రాజు,గడ్డం సుధాకర్,చాకలి అగాయ, గడ్డం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా క్విజ్ పోటీ




**తుంగతుర్తి , విశాల భారతి:** అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో టీచర్స్ డే ను పురస్కరించుకొని ముందస్తు గా తుంగతుర్తి మండల కేంద్రంలోని యస్సి కాలనీ లో ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించ,ఇందులో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ బహుమతులు పాల్వాయి వెంకన్న టైలర్ దాతలుగా వ్యవహరించి బహుమతులు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ఉపాధ్యాయులు యర్ర హరికిషన్, పాల్వాయి గురువయ్య,యూత్ అధ్యక్షులు కొండగడుపుల ప్రశాంత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు. అంబేద్కర్ యూత్ క్లబ్ తరుపున ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి యస్సి కాలనీ ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటా అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ అధ్యక్షులు మల్లెపాక లక్ష్మణ్, బొంకూరి పవన్ కళ్యాణ్,బొంకూరి మధు,బంగారి మనోజ్, కొండ భానుప్రకాష్, మల్లెపాక రాంబాబు, బొంకూరి నవీన్, కాలనీ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**సూర్యాపేట, విశాల భారతి :** సూర్యాపేట జిల్లా కేంద్ర లోని మినీ ట్యాంక్ బండ్ (సద్దుల చెరువు) లో గుర్తు తెలియని మృతదేహం మంగళవారం లభ్యమైనట్లు సూర్యాపేట టౌన్ ఎస్సై సైదులు తెలిపారు. ఈ మేరకు స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సుమారు 60 ఏళ్ళ వయస్సున్న వృద్ధుడి మృతదేహం చెరువులో ఉండడం స్థానికులు గుర్తించి సమాచారం అందించారని తెలిపారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.



## విద్యార్థుల జీవితాలతో వెలుగులు నింపేది గురువు ఒక్కరే

**గరిడేపల్లి, విశాల భారతి :** తాను కొవ్వొత్తి లాగా కరిగిపోతూ లోకానికి వెలుగునిచ్చే వారు ఉపాధ్యాయులు అని ఫాదర్ జోసేష్, జోసెఫ్ లు అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో గల సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపల్ సిస్టర్ అనూష అధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని, అలాంటి బాలల భవిష్యత్ లో చీకట్లను పారద్రోలి వెలుగును నింపెది గురువు అని అన్నారు. గురువులు బయటికి కనిపించే దైవం లాంటి వారని అన్నారు. తాము ఎంత కఠిన సమస్యలలో ఉన్నా తమ శిష్యులు మాత్రం గొప్ప స్థానాలలో ఉండాలని కోరుకునేది గురువులని, అంతేకాకుండా శిష్యులు గొప్ప స్థానాలలో ఉంటే వారిని చూసి సంతోషించేది గురువే ఒక్కరే అని అన్నారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తమ పాఠశాలలోని ఉపాధ్యాయులను సత్కరించి, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిస్టర్ అనూష, సిస్టర్స్ జైమోల్,సుజిత, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు అరుణ, వీరస్వామి, జ్యోతి, ఉపేంద్ర చారీ,కిరణ్, జరీన, ఝాన్సి,మౌనిక, స్వాతి,మమత,లక్ష్మి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





## 7న కేశవాపురం, కరివిరాల లో ఇండ్ల పట్టాల పంపిణీ

**నడిగూడెం, విశాలభారతి :** ఈ నెల 7న మండలంలోని కరివిరాల రెవెన్యూ గ్రామంలో ఉదయం 8 గంటలకు, చెన్నకేశవపురం గ్రామంలో ఉదయం 10 గంటలకు అర్హులైన నిరుపేదలకు కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేతుల మీదుగా ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు తహసీల్దార్ నాగేశ్వరరావు తెలిపారు.





## స్వీప్ కార్యకలాపాలను విస్తృతంగా చేపట్టాలి

### మహబూబాబాద్ కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్, విశాల భారతి:** స్వీప్ కార్యకలాపాలను విస్తృతం గా చేపట్టాలని కలెక్టర్ శశాంక ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఓటరు నమోదుకు స్వీప్ నోడల్ అధికారి తో కలిసి స్వీప్ ద్వారా చేపట్టే కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటరు నమోదు కార్యక్రమం ఈ నెల 19వ తేదీ వరకు తుది గడువుగా పేర్కొంటూ స్వీప్ కార్యకలాపాలను మరింతగా విస్తృత పరచాలన్నారు. ప్రతి కళాశాలలో ఒకరోజు కార్యక్రమం చేపట్టాలని, నర్సింగ్ కళాశాల, ఐ.టి.ఐ.కళాశాలల్లో కూడా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. 18 ఏండ్లు నిండిన విద్యార్థులు సుమారు 500 పైగా ఉండాలని వాట్సాప్ గ్రూప్ ద్వారా ప్రతి ఒక్క విద్యార్థికి సమాచారం అందజేయాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల ఆధ్వర్యంలో 150 పాఠశాలలు ఉంటాయని, ప్రతి హై స్కూల్ ల్లో చునావ్ పాఠశాల కార్యక్రమం చేపట్టాలన్నారు. ఓటర్ల చైతన్య క్లబ్ ల కోసం వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని నియోజకవర్గ స్థాయిలో తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్ లు, మండల ప్రత్యేక అధికారులు సంయుక్తంగా కార్యక్రమం చేపట్టి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసేవిధానం ఓటర్లకు స్క్రీన్ పై డిస్ ప్లే చేయాలనిచెబుతూ ఓటరు నమోదుకు కృషి చేయాలన్నారు. ప్రముఖ క్రీడాకారులైన వెంకట నారాయణ, సిక్కి రెడ్డి, యస్వంత్ లను బ్రాండ్ అంబాసిడర్ లుగా గుర్తింపు ఇస్తూ ఓటరు నమోదు ప్రచార కార్యక్రమాల్లో భాగస్వామ్యులుగా చేయాలన్నారు. తెలంగాణ సంస్కృతి సారధులతో ఆట పాటలతో, వీధినాటికల కళాకారులతో బస్టాండ్, రైల్వే స్టేషన్, కోర్ట్ సెంటర్, మూడు కోట్ల సెంటర్ లలో ఓటరు నమోదు ప్రచార కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో గ్రామైక్య, మండల సమాఖ్య, జిల్లా సమైక్య సంఘ మహిళలకు, మెప్మా సిబ్బంది తో సమావేశాలను భారీగా నిర్వహించాలన్నారు. పోలీస్ శాఖ సహకారంతో సుమారు 150 వాహనాలతో హెల్మెట్ ధరించి ఫ్ల కార్డ్స్, బ్యానర్ లతో ర్యాలీ నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో అలివేలు, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, తహసీల్దార్ ఇమ్మనియెల్, తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయుడిగా సైదా నాయక్

**గరిడేపల్లి, విశాల భారతి :** మండల పరిధిలో ఉన్న పరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు సైదా నాయక్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా జిల్లా మంత్రివర్యులు జగదీశ్వర్ రెడ్డి రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు చేతుల మీదగా అవార్డు అందుకోవడం జరిగింది. పాఠశాల అభివృద్ధి కొరకు విద్యార్థుల అభివృద్ధి కొరకు ప్రతిక్షణం పాటుపడతానని పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుట ఉంచుతానని విద్యార్థులందరినీ మంచి విద్యను అందించి విద్యార్థులందరినీ ఆదర్శ విద్యార్థిని విద్యార్థులుగా తీర్చిదిద్దానని వారు పిలుపునిచ్చారు ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన ప్రధానోపాధ్యాయులు కి పరెడ్డిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ వీరంరెడ్డి లక్ష్మి శంబిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా గ్రామస్తులు పిఆర్టియు సంఘం నాయకులు ప్రతి ఒక్కరూ హర్షం వ్యక్తం చేశారు.



## శాంతియుతంగా బోనాల పండుగ జరుపుకోవాలి

### మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి

**చిట్యాల, విశాలభారతి :** చిట్యాల పట్టణ ప్రజలు బోనాల పండుగను గోకులాష్టమి పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో కుల వృత్తుల వారితోటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా, జరుపుకోవాలని కోరారు. పండుగకి అన్ని ఏర్పాట్లు చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెల్ల లింగస్వామి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కుల వృత్తుల వారు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ విద్య పూర్తి చేసుకున్న విద్యార్థికి సన్మానం

**నడిగూడెం, విశాలభారతి:** మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన కాసాని శ్రీనివాసరావు పద్మ దంపతుల కుమారుడు కాసాని యశ్వంత్ గౌడ్ ఇటీవల కాలంలో డాక్టర్ చదువు పూర్తి చేసుకొని గ్రామానికి విచ్చేసిన సందర్భంగా విద్యార్థికి జి ఎన్ సి విక్టరీ ఫౌండేషన్ చైర్మన్ వెంకట్ గౌడ్ శాలువాతోఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో చదువుకునే యువత యశ్వంతును రోల్ మోడల్ గా తీసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. భవిష్యత్తులో మంచి డాక్టర్ గా సేవలందించి పేరు ప్రఖ్యాతులు సంపాదించి గ్రామానికి మంచి పేరు తేవాలని యశ్వంత్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఇంచార్జ్ నందిగామ రామారావు సభ్యులు సీతారాములు గౌడ్, పోలంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, ఏజికల్, ఎరగాని లింగయ్య, ఎరగని వీరబాబు, మిరియాల గురుస్వామి, సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అనాథగా హుజూర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ

### ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

**గరిడేపల్లి, విశాల భారతి :** నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కి నడిపించే నాయకుడు లేక అనాథగా తయారయ్యిందని హుజూర్ నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలలోని గానుగుబండ గ్రామ పంచాయతీ పరిధిలో పల్లె ప్రకృతి వనం ఫెన్సింగ్ కి శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిన ఘనత సీఎం కెసిఆర్ దని అన్నారు. అభివృద్ధిలో దేశంలో అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ ముందంజలో ఉందని అందుకే దేశ ప్రజలంతా కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేస్తున్న ప్రతీ సంక్షేమ పథకాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రధాన పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన 40 కుటుంబాల వారు బీ ఆర్ ఎస్ పార్టీలో చేరారు. పార్టీ లో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మాజీ చేపల సంఘం సొసైటీ చైర్మన్ తిరుపతయ్య, నాగేశ్వరరావు కృష్ణకుమారి, జొన్నలగడ్డ పుల్లయ్య అనసూర్య, జొన్నలగడ్డ నాగేశ్వరరావు, సరిత, ఈద మహేష్ శిరీష, ఈద మహేందర్ మమత, ఈదా గోపి శిరీష, ఈద నాగయ్య వీరమ్మ, రామయ్య అక్కమ్మ, రణబోయిన వెంకయ్య, వారసైదులు ఈద నరసమ్మ, పుష్ప షేక్ హుస్సేన్ బిబీ షేక్ మహబూబ్ షేక్ మొగలా,పార్టీ లో చేరారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, సర్పంచ్ పంగ వీరస్వామి, స్థానిక ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## శాలిగౌరారంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**శాలిగౌరారం, విశాల భారతి:** ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా శాలిగౌరారం లోని జెఎంజె ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూల మాల వేశారు. ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. పాఠశాల ఇంచార్జ్ పంతంగి జానయ్య, ప్రిన్సిపాల్ వెంగళి జానయ్య,అబ్దుల్ సలాం,కొయ్యడ శివశంకర్,ఎం. డి ఖాజా,యాదయ్య,రాజాలు,సుధాకర్, డెంకల వెంకటమ్మ,సువర్ణ,నాగలక్ష్మి,ఉమా,మౌనిక,అఫ్రీన్,సత్యవతి పాల్గొన్నారు.



## చేయూతనిద్దాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

**శాలిగౌరారం, విశాల భారతి:** శాలిగౌరారం గ్రామానికి చెందిన లింగయ్య వర్థంతి సందర్భంగా వారి కుమారుడు తాందారి వెంకటేష్ శ్రీవాణి సహకారంతో సూర్యాపేట అపూర్వ దివ్యాంగుల రెసిడెన్షియల్ పాఠశాల లో చేయూతనిద్దాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానతో పాటు పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో చేయూతనిద్దాం ఫౌండేషన్ చైర్మన్ కారుపాటి అంబేద్కర్, జనరల్ సెక్రెటరీ ఓగోటి లవ కుమార్, ట్రెజరీ సిరుపంగి సాయికుమార్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ వరికుప్పల అజయ్, బచ్చలకూరి విక్రమ్, మందుల అజయ్ కుమార్, అనగొంది హరికృష్ణ, గుండ్లపల్లి సాయి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలి

### కాసాని కిషోర్



**నడిగూడెం, విశాలభారతి :** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా రేషన్ కార్డులు మంజూరు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలని డివైఎఫ్ఐ కమిటీ పిలుపు మేరకు తాసిల్దార్ నాగేశ్వరరావు కు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిదిన్నర ఏళ్లుగా రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో ప్రజలు ప్రభుత్వం ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలకు అనర్హులుగా మిగిలిపోతున్నారని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వలేని ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. సామాన్య ప్రజలకు సంక్షేమ పథకాలు అందకుండా రేషన్ కార్డులు జారీ చేయకుండా కుట్రలు చేస్తున్న ప్రభుత్వాన్ని సాగనంపాలని తెలంగాణ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు కాసాని రాంబాబు, అనిల్, రమేష్, వెంకన్న తదిరులు పాల్గొన్నారు.



## బీసీ జనగర్జన సభను విజయవంతం చేయండి

**సూర్యాపేట, విశాల భారతి :** ఈనెల 10న సూర్యాపేట పట్టణంలోని జూనియర్ కళాశాలలో జరిగే బీసీ జన గర్జన సభను విజయవంతం చేయాలని స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు బోల్క వెంకట్ యాదవ్, ఊర రామ్మూర్తి యాదవ్ లు మాట్లాడుతూ బీసీలకు 60 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఇప్పటికైనా బీసీలు అంతా ఏకమై రాజ్యాధికారం చేపట్టే విధంగా చైతన్యం కావాలన్నారు. బీసీ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో జరిగే బీసీ జన గర్జన సభకు వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముషం రవికుమార్, బెంజరపు రమేష్, తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు గుండాల సందీప్, గిరి, ప్రవీణ్, సిద్ధిరాము, సతీష్ ఫణి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## 'వాసల్య ఫార్మసీ కాలేజీ' లో టీచర్స్‌డే

**భువనగిరి టౌన్, విశాల భారతి :** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన పురస్కరించుకుని శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల నందు, శ్రీ సాయి కృప డిగ్రీ పీజీ కళాశాల నందు, కృషి ఐటిఐ అండ్ పారామెడికల్ ఇన్స్టిట్యూట్ నందు, టెక్నాలజీ వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నందు, వాత్సల్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ నందు, వాత్సల్య పాలిటెక్నిక్ కాలేజ్ యందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించడం జరిగింది. కళాశాలల కరస్పాండెంట్స్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ , దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిన్న స్థాయి నుండి రాష్ట్రపతి వరకు ఎదగడం ఎంతో గొప్ప విషయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి యొక్క గురువులను సాదరంగా ఆహ్వానించి వారినీ సన్మానించినారు. మొదటగా వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ గారికి, కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ గారికి, శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ యాకూబ్ బాబా, శ్రీ వాగ్దేవి కళాశాల ప్రిన్సిపల్ శ్రావణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ మహేందర్, కృషి ఐటిఐ ట్రైనింగ్ ఆఫీసర్ నాగ మల్లేష్, వాత్సల్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ జిలకర వెంకట సురేష్ అసోసియేట్ ప్రొఫెసర్ జె సురేంద్రారెడ్డి, బి నాగేశ్వరరావు, డాక్టర్ బి రంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ భవాని , బి సాయి కృష్ణలను మరియు జె రామమూర్తి రిటైర్డ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ,చీఫ్ లా ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ట్రైనింగ్ గారికి ప్రత్యేక అతిధికి సన్మానం చేసినారు. అధ్యాపకులను విద్యార్థులు పూల మాలలతో మరియు శాలువాలతో సత్కరించినారు.



## ధర్మారెడ్డిపల్లి కాలువ పనులు స్పీడప్‌చేస్తాం

### నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట, విశాల భారతి:** వలిగొండ మండలంలోని గోకారం గ్రామ శివారులో ధర్మారెడ్డిపల్లి కాలువ పనులను స్పీడప్‌చేస్తామని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం ఆయన కాలువ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఇంతకాలం పనులు నత్తనడకన జరిగాయని, కొత్త ప్రతిపాదనలతో పాటు, కొత్త కాంట్రాక్టర్ కు పనులను అప్పజెప్పి పనులు స్పీడప్‌చేస్తామని తెలిపారు. చెరువులలో పేరుకుపోయిన గుర్రెపు డెక్కను, కాలువలో పేరకపోయిన చెత్తను తక్షణమే తొలగించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాలలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల కార్యదర్శి పోషబోయిన మల్లేశం ఎంపీటీసీ గౌరిగి నరసింహ, ఎండీ ఆమీర్ , నాయకులు బందెల రాములు బద్దుల రమేష్ , పోతరాజు సాయి, గర్దాస్ విక్రమ్, బొడ్డు అల్లయ్య, జడ సంతోష్ , సల్ల సత్య ప్రకాష్ , సుధాకర్ రెడ్డి, ఆవుల నరేందర్ మన్సూర్ అలీ పాల్గొన్నారు.



## బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న సీతారామ్‌రెడ్డి

**మఠంపల్లి, విశాల భారతి :** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు గా పనిచేస్తున్న మన్నెం సీతారామ్ రెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు గా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం అవార్డు తోపాటు ప్రశంషా పత్రాన్ని అందుకున్నారు. ఆయనకు అవార్డు రావడం పట్ల స్థానిక సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డి, యం ఇ ఓ పానుగోతు ఛత్రు నాయక్, మఠంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దేవపంగు బాబు శుభాకాంక్షలు తెలిపారు.



## భారత్‌గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన రాధాకృష్ణన్

- తెలంగాణ గురుకులాలు దేశానికే రోల్‌మోడల్
- విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

**సూర్యాపేట, విశాల భారతి :** భారతీయ తాత్విక దృక్పథాన్ని ప్రపంచ దేశాలకు అందించిన గొప్ప వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణన్ అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట కలెక్టరేట్‌లోని మీటింగ్‌హాల్‌లో విద్యాశాఖ ఆధ్వర్యం లో జరిగిన గురు పూజోత్సవ వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుంచి భారత ప్రథమ పౌరుడి స్థాయికి ఎదిగిన అరుదైన ఘనత సర్వేపల్లి సొంతం అన్నారు. రాష్ట్రపతిగా కంటే తత్వవేత్తగానే ఆయన ప్రపంచానికి ఎక్కువగా పరిచయం అన్నారు. సర్వేపల్లి బాట లోనే విద్యారంగం లో వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టడమే కాకుండా.. పెను మార్పులు చేపట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది అన్నారు. అన్ని వర్గాల పేద బిడ్డలకు కార్పొరేట్ విద్యను అందించాలన్న లక్ష్యంతోసిఎం కేసీఆర్ నెలకొల్పిన గురుకులాలు అద్భుత ఫలితాలు సాధిస్తూ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచాయని అన్నారు.

ఒక్కో విద్యార్థిపై రాష్ట్ర సర్కారు రూ.1.25 లక్షలు ఖర్చు చేస్తున్నదన్నారు. విద్యారంగంలో కేసీఆర్ తెచ్చిన గురుకులాలు కొత్త చరిత్రకు నాంది పలికాయన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలు ఉండగా.. వేలాది మంది విద్యను అభ్యసిస్తూ లబ్ధి పొందుతున్నారని అన్నారు. విద్యారంగంలో కొత్త శకం ఆవిష్కృతం అవుతుందన్నారు.సమైక్య రాష్ట్రంతో పోల్చితే విద్యారంగం మూడు పూలు ఆరు కాయలుగా వర్ధిల్లుతోందన్నారు. ఈ విజయం లో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిది అని కొనియాడారు. విద్యారంగంలో దేశ వ్యాప్తంగా బ్రిటీష్ కాలం నాటి పద్ధతులకు స్వస్తి పలకాల్సిన అవసరం , అవశ్యకత ను గుర్తు చేసిన మంత్రి అది కేసీఆర్ వల్లనే సాధ్యపడుతుంది అన్నారు. సమాజానికి దిక్సూచి 'ఉపాధ్యాయుడు' అని కొనియాడారు. విద్యావంతుల తయారీలో వారి పాత్ర ఎనలేనిది అని కీర్తించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను జగదీశ్‌రెడ్డి సన్మానించి , ప్రశంసాపత్రాలు అందజేశారు.. కార్యక్రమం లో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, కలెక్టర్ వెంకట్రావ్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గుజ్జా దీపిక యుంగదర్, వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్, గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పెరుమాల అన్నపూర్ణమ్మ, డీఈవో అశోక్ తదితరులు పాల్గొన్నారు.





# ఝాన్సీ రెడ్డిని ఎమ్మెల్యే గా గెలిపించి తీరుతాం

- దేవరుప్పల మండలంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు
- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఝాన్సీరెడ్డి

**దేవరుప్పల, విశాల భారతి :** పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం కొనసాగుతోంది. మండలంలోని సింగరాజుపల్లి గ్రామం నుంచి ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి సమక్షంలో హస్తం కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానికేతరుడైన మంత్రి దయాకర్‌రావును పాలకుర్తిలో దశాబ్ధాలుగా గెలిపిస్తున్నా.. ప్రజల నమ్మకం నిలబెట్టుకోలేకపోతున్నారన్నారు. తాను పాలకుర్తి స్థానిక మహిళనని ఈసారి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. అనంతరం కాంగ్రెస్‌లో చేరిన నాయకులు మాట్లాడుతూ ఝాన్సీ రెడ్డి పి గెలిపించడానికి కాంగ్రెస్ లో చేరామని చెప్పారు. పాలకుర్తి ఎమ్మెల్యేగా ఝాన్సీ రెడ్డిని గెలిపించి తీరుతామని వారు నినదించారు. కాంగ్రెస్ లో చేరిన వారిలో జోగు శ్రీశైలం, నల్ల నర్సయ్య, బత్తిని రాములు, అటికం యాదగిరి, అటికం నాగరాజు, జోగు రాములు, వారాల మల్లేష్, ఒట్టిపెల్లి రాములు, కనకయ్య, రాపాక రాములు, రాపాక సుధాకర్, కొండ బోయిన రాములు, బత్తిని భిక్షపతి తదితరులు ఉన్నారు. అనంతరం ఝాన్సీరెడ్డి అన్నారం షరీఫ్ దర్గాకు చేరుకొని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడు, పాలకుర్తి నియోజకవర్గ నాయకుడు ఇప్ప పృథ్వి రెడ్డి, సింగరాజుపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండ మల్లారెడ్డి, కార్యదర్శి నల్ల యాదగిరి, ఉపాధ్యక్షుడు ఆటికం ఎల్లయ్య, ముఖ్య నాయకులు జోగు నర్సయ్య, అటికం నర్సయ్య, జాటోతు చంద్రయ్య, తాళ్లపెల్లి వేణు, బత్తిని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**బాధిత కుటుంబాలను పరామర్శించిన ఝాన్సీరెడ్డి**

మండలం, నీర్మాల గ్రామంలో లేగ రవీందర్ రెడ్డి తల్లి అహల్య ఇటీవల చనిపోగా మంగళవారం హనుమాండ్ల ఝాన్సీరెడ్డి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఇదే గ్రామంలో కాడబోయిన వెంకన్న తల్లి మీనమ్మ ఇటీవల మరణించగా వారి ఇంటికి వెళ్లి దుఖంలో ఉన్న వారిని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల అధ్యక్షుడు కృష్ణమూర్తి,ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, ఇప్ప పృధ్వీ,ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్యా సజ్జన్, యూత్ అధ్యక్షుడు బోనగిరి యాకస్వామి, తదితర నాయకులు పాల్గొన్నారు.



## ప్రపంచ చైతన్యంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

కందుల సుజాత

**భద్రాచలం, విశాల భారతి :** ప్రపంచం విజ్ఞానవంతంగా తయారు కావాలంటే ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, వారు లేకుంటే సమాజంలో అభివృద్ధి జరగదని 'దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్' డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ కందుల సుజాత అన్నారు. బూర్గంపాడు మండలం తెలంగాణ స్టేట్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ కందుల సుజాత మాట్లాడుతూ ఫౌండేషన్ చైర్మన్ బివి రాజు డిస్టిక్ జిల్లా అధ్యక్షులు మద్దెల సుజాత ఆదేశాల మేరకు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించామని తెలిపారు. రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్ ఏ రాజ్యలక్ష్మి సమక్షంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు శాలువా కప్పి మెమొంటోలు అందజేశామన్నారు. బాల్యం నుంచి విద్యా బోధనలు చేస్తూ ప్రపంచ గమనాన్ని నాలుగు గోడల మధ్య మేధావులను తయారు చేస్తున్న ఉపాధ్యాయుల శ్రమ ఎనలేనిదని కొనియాడారు. చదువు ఉంటేనే అభివృద్ధి సాధ్యమని ఆ విజ్ఞానాన్ని అందించే గురువులకు మనం రుణపడి ఉంటామని గురువారం మనం గౌరవించడం విధిగా ఉండాలని ప్రతి విద్యార్థి నీ విద్యార్థులు గురువులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వినాలని ఉన్నత విద్యలను అభ్యసించి గొప్పవారు కావాలని ఆమె కోరారు. మరో డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ పూజ లక్ష్మి పినపాక నియోజకవర్గం అధ్యక్షులు హలవత్ శారద ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గుడి మైసమ్మ బురుజు కూల్చినవారిని శిక్షించాలి

-సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి బుజేందర్



**పాలకుర్తి, విశాల భారతి :** గుప్త నిధుల కోసం గడి మైసమ్మ బురుజును కూల్చివేసిన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సీపీఐ ఎంఎల్‌జిల్లా కార్యదర్శి మాన్యపు బుజేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో బుజేందర్ మీడియాతో మాట్లాడుతూ పాలకుర్తి బొడ్రాయి వద్ద ఉన్న చారిత్రక ప్రాధాన్యత కలిగిన గడి మైసమ్మ బురుజును స్వార్థ ప్రయోజనాల కోసం కూల్చివేశారని బురుజును కూల్చివేయడంలో కుట్ర కోణం ఉందని ఆయన అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో స్వాతంత్రోద్యమ కాలంలో దోపిడీ పీడనకు వ్యతిరేకంగా స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను కోరుతూ అలనాటి పోరాట యోధులు గడి మైసమ్మ బురుజుపై జాతీయ జెండాలను ఎగురవేసి దేశభక్తిని చాటారని గుర్తు చేశారు. ప్రజల పోరాటాలకు చైతన్యానికి, చరిత్రకు సంస్కృతికి చిహ్నంగా ఉన్న బురుజును తొలగించడం అంటే ప్రజలను అవమాన పరచడమేనని అన్నారు. ఆ బురుజు వద్ద ప్రజలు ప్రతి సంవత్సరం దసరా ఉత్సవాలు నిర్వహిస్తారని, గడి మైసమ్మకు పూజలు చేస్తారని బురుజును తొలగించి ప్రజల విశ్వాసాలపై నమ్మకాలపై దాడి చేశారని తెలిపారు. రాత్రిపూట తొలగించడం వల్ల గుప్త నిధుల కోసం తోవ్వారని అనుమానాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయని, దీనిపై సమగ్ర విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. బురుజు ఉన్న స్థలాన్ని కాజేయడం కోసం గడి మైసమ్మ బురుజును తొలగించారని స్థానికులు చెప్పారని, బురుజు స్థలాన్ని అన్యక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలని దానిని ప్రజా అవసరాల కోసం ఉపయోగించాలని డిమాండ్ చేశారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్పందించాలని, లేకుంటే ప్రజలు క్షమించరని ఆయన అన్నారు. పాలకుర్తి మండల కార్యదర్శి జీడి సోమయ్య, జిల్లా నాయకులు రజిత శివప్రసాద్, సారయ్య తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడి ఏకగ్రీవ ఎన్నిక

**పాలకుర్తి , విశాల భారతి :** కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం జనగామ జిల్లా పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామంలో పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ కాంగ్రెస్ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ పార్టీ అధ్యక్షుడిగా బిర్రు సోమేశ్వర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా గోనె అశోక్ కార్యదర్శిగా పొన్నాల రవి ని నియమించారు. అనంతరం వారు మాట్లాడుతూ" బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవాలంబిస్తూ అన్ని వర్గాలకు చెందిన వారిని మోసం చేస్తూ, రాజకీయ అవసరాల కోసం దిగజారుడు రాజకీయాలు చేస్తూన్నటువంటి ప్రభుత్వానికి ప్రజల చేతులో ఓటమి తప్పదని హెచ్చరించారు. రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అనుముల మల్లారెడ్డి తిరుమలగిరి సర్పంచ్ బక్క పుల్లయ్య సీనియర్ నాయకులు కోమురోజు సోమన్న సింగిరెడ్డి సత్తిరెడ్డి గాదరి కుమార్ గోనె మహేందర్ రెడ్డి అనుముల కుమార్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమ్మె బాట పట్టనున్న అంగన్వాడీ టీచర్లు



**తిరుమలాయపాలెం, విశాల భారతి :** అంగన్వాడి టీచర్లు, ఆయాల శ్రమకు సరైన వేతన గుర్తింపు లేదని ప్రధానమైన డిమాండ్లను సెప్టెంబర్ 11వ తారీకు లోపు పరిష్కరించకుంటే సమ్మెబాట పడతామని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు అన్నారు. సిఐటియు జిల్లా నాయకులు వశపంగు వీరన్న ఆధ్వర్యంలో అంగన్వాడీల సమస్యల సమ్మెపై స్థానిక తహసిల్దార్ పిల్లి ప్రసాద్ కు దరఖాస్తును అందజేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్వాడీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కనీస వేతనం 26వేలు, తక్షణ ప్రమాద బీమా 5లక్షలు రూపాయలు ఇవ్వాలన్నారు. పిఎఫ్ సౌకర్యం కల్పించాలని అంగన్వాడీ టీచర్స్, ఆయాలు పదవి విరమణ అనంతరం ఆయాలకు 05, టీచర్స్ కి 10లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్, యూనియన్ నాయకులు సలవాది పద్మ, మద్దినేని గీత, మంజుల, సారిక, శ్వేత, రమ, సుహాసిని, రమాదేవి, పుష్ప, లింగమ్మ పాల్గొన్నారు.



## భవన కార్మిక సంఘం భవన నిర్మాణానికి విరాళం

**భువనగిరి టౌన్, విశాల భారతి :** భువనగిరి లో వినాయక భవన నిర్మాణ కార్మిక సంఘం భవన నిర్మాణం పనులు చేపట్టారు. పనులకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండడంతో టీపీసీసీ మెంబర్ , ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్లానింగ్ బోర్డు మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్ చేయూత నందించారు. సంఘం నాయకులకు తన వంతు గా రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ ను సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాపీ సంఘం అధ్యక్షుడు భీమగోని నరసింహ, మల్లేష్ యాదవ్ శ్రీనివాస్ పోచయ్య తదితరులు ఉన్నారు.




## 'రాజగోపాల్ రెడ్డి రాజీనామా ఫలితమే రెవెన్యూ డివిజన్'

**చండూర్, విశాల భారతి :** మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామా ఫలితంగానే చండూర్‌రెవెన్యూ డివిజన్‌గా రూపొందిందని నియోజకవర్గ బీజేపీ నేతలు అన్నారు. చండూర్‌ను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించిన నేపథ్యంలో మంగళవారం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఫొటోకు క్షీరాభిషేకం చేశారు. స్థానిక బీజేపీ లీడర్లు దోటి వెంకన్న యాదవ్, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అన్నెపర్తి యాదగిరి, కౌన్సిలర్ గుంటి వెంకటేశం, పందుల సత్యం, కళ్లెం సురేందర్ రెడ్డి, ఇరిగి వెంకటేశం, కట్ట బిక్షం, బోడ వెంకటేశం, రాపోలు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## మాట నిలబెట్టుకున్న కేసీఆర్‌కు కృతజ్ఞతలు

**చండూరు, విశాల భారతి:** మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నికలో ఇచ్చిన హామీ ప్రకారం చండూరు మండలాన్ని రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటగండ్ల జగదీశ్వర్ రెడ్డి, మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కృషి మేరకు, కృతజ్ఞతలు తెలుపుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం మంగళవారం చేశారు. పట్టణ అధ్యక్షులు భూతరాజు దశరథ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న ,ఎఫ్ఎస్ సి ఎస్ చైర్మన్ కోడి సుష్మ వెంకన్న గ్రంధాలయ చైర్మన్ తెలుకుంట్ల రాజకుమారి శేఖర్ , కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్,చొప్పరివారిగూడెం సర్పంచ్ చొప్పరి అనురాధ వెంకన్న ,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎత్తపు మధుసూదన్ రావు , మండల యువజన సంఘం అధ్యక్షులు ఉజ్జని అనిల్ రావు ,మొగుదాల వెంకన్న ,పున్న ధర్మేందర్,వివిధ వార్డు అధ్యక్షులు,ముఖ్య నాయకులు,హోదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తరగతి గదిలో దేశ భవిష్యత్

- సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం రోజు ఉపాధ్యాయ దినోత్సవం
- నల్లగొండ జిల్లాలో 246 మంది ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక
- ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**చిట్యాల,విశాలభారతి:** ఉపాధ్యాయ దినోత్సవం అనగానే గుర్తుకు వచ్చే పేరు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చదువుపై ఆయనకున్న అంకితభావం పట్టుదల ఎంత గొప్పదంటే తరగతి గదిలో దేశ భవిష్యత్తు ఉంటుందని చాటి చెప్పిన ఆచార్యుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ. తల్లిదండ్రుల తర్వాత స్థానం ఉపాధ్యాయులకు ఇస్తాం. సర్వేపల్లి రాధాకృష్ణ తన పుట్టినరోజునాడు ఉపాధ్యాయ దినోత్సవంగా పాటిస్తే అదే నాకు గర్వకారణం అన్నాడట. అందుకే ప్రతి సంవత్సరం సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన రోజు ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది. ఉపాధ్యాయ దినోత్సవం రోజు రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి సన్మానం చేస్తుంది. ఈ సంవత్సరం నల్లగొండ జిల్లా నుండి మొత్తం 246 మంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసింది. చిట్యాల మండలంలో ఆరుగురు ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు.

**ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు...**

1. ఆఫ్రోజ్ బేగం
   జడ్పీహెచ్ఎస్ నేరడ
2. దాసరి శ్రీరాములు
   జడ్పీహెచ్ఎస్ నేరడ,
3. రాపోలు శ్రీనివాస్
   జెడ్పిహెచ్ఎస్ వనిపాకల,
4. బొప్పని యాదయ్య
   ఎంపీపీఎస్ ఉరుమడ్ల,
5. కసిరెడ్డి శోభారాణి
   ఎంపీపీఎస్ చిన్నకాపర్తి
6. బండ విజయకుమార్
   ఎంపీపీఎస్ నేరడ,













# కేసిఆర్ తోనే తెలంగాణ పదిలం..

- కేసిఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష
- కాంగ్రెస్, బీజేపీల మోసపు మాటలు నమ్మి ఆగం కావొద్దు

**బాల్కొండ, విశాల భారతి:** సీఎం కేసిఆర్ చేసేదే చెప్తాడు, చెప్పింది చేస్తాడని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. బాల్కొండ నియోజకవర్గంలో మంగళ వారం ఆయన పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బాల్కొండ మండలం బోదె పల్లి గ్రామంలో బోదెపల్లి అప్రోచ్ బిటి రోడ్ 1కోటి రూపాయలతో సింగిల్ లైన్ నుండి డబుల్ రోడ్ గా మార్చు పనుల శంకు స్థాపన, వన్నెల్ బి గ్రామంలో వన్నెల్ బి లింక్ రోడ్ నుండి వెంపల్లి రేంజర్ల న్యూ ఫార్మేషన్ రోడ్ 1కోటి వ్యయంతో చేపట్టే పనుల శంకుస్థాపన, ముప్కాల్ మండలం రేంజర్ల నుండి షెట్పల్లి వన్నెల్ బి వయా డంపింగ్ యార్డ్ న్యూ ఫార్మేషన్ రోడ్ రూ.2.80 కోట్ల వ్యయంతో చేపట్టే పనుల శంకు స్థాపన, కొమురం భీమ్ విగ్రహ ఆవిష్కరణ, హెల్త్ సబ్ సెంటర్ ప్రారంభోత్సవం, మహిళ బిల్డింగ్ ప్రారంభోత్సవం, సొసైటీ భవనం ప్రారంభోత్సవం కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. మంత్రి వేముల మాట్లాడుతూ సీఎం కేసిఆర్ అమలుకు నోచుకోని హామీలు ఇవ్వడని, పేద ప్రజలకు అక్కరకు వచ్చే పనులు చేస్తాడని అన్నారు. రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి, కేసిఆర్ కిట్, ఆసరా పెన్షన్లు, 24 గంటల ఉచిత విద్యుత్, కుల వృత్తులకు ప్రోత్సాహం, సాగునీరు, సకాలంలో ఎరువులు ఇట్లా ఏ రంగం చూసుకున్నా సీఎం కేసిఆర్ మానవీయ కోణంలో ఆలోచించి పథకాలు, అభివృద్ధి పనులు చేశారని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో 4వేల పెన్షన్ ఇచ్చి ఇక్కడ ప్రజలను ఓట్లు అడగాలన్నరు. వ్యవసాయానికి 3గంటల కరెంట్ చాలు అని రైతును మళ్ళీ గోసపెట్టే కార్యక్రమానికి తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్,బిజెపిల మోసపు మాటలు నమ్మి ప్రజలు ఆగం కావొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రామలింగాచారికి ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు

**కోదాడ, విశాల భారతి :** మండల పరిధిలోని తుమ్మరబండ పాలెం చెందిన రామలింగా చారి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డును మంత్రి జగదీశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. తమ్మరబండపాలెంలోని జడ్పీహెచ్ఎస్ లో విద్య అభ్యసించి, ఇంటర్, డిగ్రీ కేఆర్ఆర్ కాలేజీలో చదివారు. గరిడేపల్లి మండలంలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న మధ్యతరగతి కుటుంబానికి చెందిన రామలింగా చారి క్రమశిక్షణతో తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఇంతటి స్థాయికి వచ్చానని తెలిపారు. విద్యార్థులకు తనదైన శైలిలో సులభ సరళిలో విద్యను బోదిస్తూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయినట్లు రామలింగా చారి పేర్కొన్నారు. అవార్డు ప్రకటనతో గ్రామస్తులు, మిత్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులు, హర్షం వ్యక్తం చేశారు.



## బిఆర్ఎస్ కు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు

**బిజెపి నాయకుడు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి**

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గంలో బిజెపి ఎక్కడ బలపడుతుందో అనే భయంతో బిఆర్ఎస్ నాయకులు తమ ఫ్లెక్సీలు పెట్టనీయడం లేదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి అన్నారు. వేల్పూర్ క్రాస్ రోడ్డు వద్ద బిజెపి ఫ్లెక్సీని బిఆర్ఎస్ నాయకులు ఏర్పాటు చేయనీయడం లేదని మంగళవారం ఆయన వేల్పూర్ పోలీస్ స్టేషన్ ఎదుట బిజెపి శ్రేణులతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పడగల్ పంచాయతి కార్యదర్శి అనుమతితో పడగల్ శివారులోని వేల్పూర్ క్రాస్ రోడ్డు వద్ద రోడ్డును ఆనుకొని బిజెపి నాయకులు ఫ్లెక్సి ఏర్పాటు చేసేందుకు పూనుకోగా, బిఆర్ఎస్ నాయకులు అధికారులు, పోలీసులపై ఒత్తిడి తెచ్చి ఫ్లెక్సి పెట్టకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. అంతేగాక బిజెపి నాయకులపై పోలీసులకు ఫిర్యాదు చేశారని అన్నారు. బిఆర్ఎస్ ను సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, మంత్రి ప్రశాంత్ రెడ్డి అక్రమాలకు ఇంకా రెండు నెలలే మిగిలి ఉన్నాయని విమర్శించారు. బిఆర్ఎస్ కు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. అనంతరం మల్లికార్జున్ రెడ్డితో పాటు, ఇతర బిజెపి నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్కాన్నగారి మోహన్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, వేల్పూర్ మండల అధ్యక్షుడు రమేష్ రెడ్డి, భీమ్‌గల్ మండల అధ్యక్షుడు మహిపాల్, పట్టణ అధ్యక్షుడు యోగేశ్వర నర్సయ్య, కనికరం మాధు, శేఖర్, ప్రధాన కార్యదర్శులు భానుచందర్, రవి, రమేష్, బాలకిషన్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## ఈ నెల 11నుండి అంగన్వాడి ఉద్యోగుల సమ్మె

**బాల్కొండ, విశాల భారతి:** అంగన్వాడి సమ్మెను ఈనెల 11 నుండి నిర్వహిస్తున్నట్లు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షుడు రమేష్ బాబు తెలిపారు. మంగళవారం భీమ్‌గల్ ప్రాజెక్టు పరిధిలోని ఆరు మండలాల్లో అంగన్వాడీ ఉద్యోగులు సమ్మెను జయప్రదం చేయాలని నిర్ణయించుకొని, భీమ్‌గల్ సిడిపిఓకు సమ్మె నోటీస్ ను అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం కోసం అనేక సార్లు ప్రభుత్వానికి, అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ సమస్యలు పరిష్కరించకపోవడంతో ఈ నెల 11 నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె నిర్వహించాలని అంగన్వాడి జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయించిందని తెలిపారు. ఇటీవలే రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రితో చర్చలు జరిగిన కొన్ని సమస్యల పరిష్కారానికి ఇచ్చిన హామీని విస్మరించి ఉద్యోగులకు నష్టం చేసే పద్ధతుల్లో ఆదేశాలు ఇవ్వడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రధానంగా అంగన్వాడీ టీచర్లకు నెలకు 26వేల రూపాయలు, ఆయాలకు 19వేలు జీతం చెల్లించాలని అన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను టీచర్లకు రూ.10లక్షలు, ఆయాలకు రూ.5లక్షలు ప్రకటించాలని కోరారు. జీతంలో సగం పెన్షన్, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తదితర 25 డిమాండ్లతో సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కే.దేవ గంగు, ప్రాజెక్టు నాయకులు జ్యోతి, యమునా, చంద్రకళ, లక్ష్మి, వసంత, గంగా లక్ష్మి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



## సర్వాయి పాపన్న విగ్రహానికి రూ.1.50 లక్షల విరాళం

**ఉదారత చాటుకున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి**

**జనగామ , విశాల భారతి :** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లి కి చెందిన గౌడ సంఘం నాయకులు జనగామ కౌన్సిలర్ మల్లవరం అరవింద రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. కేసిరెడ్డిపల్లిలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్నా గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ నిర్మాణానికి విరాళంగా రూ. 1.50 లక్షల చెక్కును పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి గౌడ కులస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జనగామ నియోజకవర్గం పోచంపల్లితోనే సాధ్యమవుతుందని అన్నారు. జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ శ్రీనివాస్ రెడ్డికి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పాపన్న విగ్రహ నిర్మాణానికి సహకరించిన సర్పంచ్ మల్లవరం దివ్య అరవింద్ రెడ్డి కి గౌడ సంఘం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తమ్మడపల్లి సర్పంచ్ మేకల కవిత రాజు, గోపాల్ నగర్ సర్పంచ్ మధు ప్రసాద్, బద్దిపడగ గోపాల్ రెడ్డి, యదండ్ల శ్రీనివాస్ గౌడ్, యదండ్ల తిరుపతి, యదండ్ల విజయ భాస్కర్ గౌడ్, పోతుల ఆంజనేయులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతో తనది గొప్ప అనుబంధం

**టీపీసీసీ మెంబర్ రాయల నాగేశ్వరరావు**

**పాలేరు, విశాల భారతి :** ఏకాకుల్ల మిగిలిపోయిన కాంగ్రెస్ కార్యకర్త, నాయకులకు గత తొమ్మిది సంవత్సరాలుగా అండగా వెన్నంటే ఉంటూ పాలేరు గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని ధైర్యం చెప్తూ ప్రజల్లో మమేకమై ఉన్నారు. పాలేరు టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు. పార్టీ తలపెట్టిన అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ,తన క్యాడర్ తో పాటు కార్యకర్తలను, నాయకులను కాపాడుకుంటూ గత తొమ్మిదేళ్లుగా పార్టీ కోసం చేసిన కార్యక్రమాలు, తన బయోడేటా, కాంగ్రెస్ పార్టీతో ఉన్న అనుబంధాన్ని గుర్తించాలని హైదరాబాద్ గాంధీ భవన్ లో ఢిల్లీ నుంచి వచ్చిన స్క్రీనింగ్ కమిటీ



చైర్మన్ మురళీధరన్ ఎంపీ బాబా సిద్ధికి, ఎమ్మెల్యేల కు తన పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిత్వ దరఖాస్తును అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంకెన వాసు పాల్గొన్నారు.



## ఊట్కూరు గౌడ సంఘం ఎన్నిక

**శాలిగౌరారం ,విశాలభారతి :** శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామ గౌడ సంఘం సొసైటీ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌడ సంఘం సొసైటీ అధ్యక్షుడు గా చిత్తలూరి సత్తయ్య గౌడ్ ఉపాధ్యక్షుడు గా రంగు సైదులు గౌడ్ కోశాధికారి గా కప్పల సురేష్ గౌడ్ కార్యవర్గ సభ్యులు గా సైదుల జానయ్య గౌడ్, భూపతి శ్రీను గౌడ్ , కప్పల సతీష్ గౌడ్, కప్పల శ్రీను గౌడ్, కప్పల చంద్రయ్య గౌడ్, కప్పల వెంకన్న గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ సంఘం అభివృద్ధి కి అహర్నిశలు కృషి చేసి సంఘాన్ని బలోపేతం చేస్తామని అన్నారు.



## కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**'అమృత రామానుజ ట్రస్ట్' ఫౌండర్ శేష ప్రసాద్**

**కోదాడ, విశాల భారతి :** విద్య ద్వారానే సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోగలమని విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అమృత రామానుజ ట్రస్టు వ్యవస్థాపకుడు కొండపల్లి శేష ప్రసాద్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని స్థానిక కేఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేసి మాట్లాడారు. ప్రతిభ కలిగి పేదరికంలో ఉన్న విద్యార్థులకు తమ ట్రస్టు ఎల్లవేళలా చేయూతనందిస్తుందని తెలిపారు. కె ఆర్ ఆర్ ప్రభుత్వ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు ఎందరో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని వారిని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. వృత్తి విద్యా కోర్సులు చదివిన విద్యార్థులకు ఉపాధి చూపడంతో పాటు నైపుణ్య శిక్షణను ఇప్పిస్తామన్నారు. విద్యార్థులు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకొని తమపై తల్లిదండ్రులు పెట్టుకున్న కలలను సాకారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రేపాల శ్రీనివాస్, అక్కిరాజు యశ్వంత్, ట్రస్ట్ సెక్రటరీ మంత్రి ప్రగడ శ్రీధర్, తెలుగు అధ్యాపకులు వేముల వెంకటేశ్వర్లు, కోమరగిరి రంగారావు, అధ్యాపకులు జి శ్రీనివాస్, పి జ్యోత్స్న, ఎస్ దేవమని, బషీరున్నిసా బేగం, లక్ష్మీనారాయణ, రేపాకుల గురవయ్య తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## చెన్నూరు హైస్కూల్‌లో ఘనంగా టీచర్స్‌డే

**గురువులను సన్మానించిన ఆర్మీ డాక్టర్ కార్నర్ భిక్షపతి**

**పాలకుర్తి , విశాల భారతి :** మండలంలోని చెన్నూరు గ్రామంలో మంగళవారం జడ్పీ హైస్కూల్‌లో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ మాచర్ల భిక్షపతి, రిటైర్డ్ ఆర్మీ కల్నల్ చెన్నూరు స్కూల్‌కు వెళ్లి గురువులకు పాదపూజ చేసి వారిని ఘనంగా సన్మానించారు. పాఠశాల తరఫున ఉపాధ్యాయ బృందం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ పాఠశాల చైర్మన్ అబ్బాస్ సర్పంచ్ పార్వతి రాజేశ్వరరావు పాల్గొన్నారు.




## 'గార్ల' హైస్కూల్‌లో ఘనంగా టీచర్స్‌డే

**మహబూబాబాద్/ గార్ల, విశాల భారతి :** గార్ల హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఉప రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన ఫొటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ టీచర్లను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అజ్ఞానమనే చీకటిలో ఉన్నవారికి విజ్ఞానమనే మార్గం చూపి వారి జీవితాల్లో వెలుగులు నింపే వారే గురువులు అన్నారు. గురువు లేనిదే ఈ ప్రపంచానికి వెలుగూ లేదని, గురువులను దైవంతో సమానంగా చూడాలని వారి త్యాగాలను గుర్తించాలన్నారు. విద్య , విజ్ఞానం కంటే గొప్పది జ్ఞానం, ఆ జ్ఞాన సమపర్జనకై విద్యార్థులందరూ గురువులు చెప్పినటువంటి విద్యాబుద్ధులను నేర్చుకొని భావి భారత నవనిర్మాణానికి నాంది పలికి భారత దేశ ఖ్యాతిని నలుమూలల చెప్పాలన్నారు. హెడ్‌మాస్టర్ శీలంసెట్టి వెంకటేశ్వర్లు, అధ్యాపకులు పద్మావతి , సంపత్, భాస్కర్, రమేష్, శీను నాయక్, కవిత, సరోజినీ, ఫాయాజ్, ఎట్టి రాము తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా పుల్లయ్య

**దేవరుప్పుల, విశాల భారతి:** మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఓడపెల్లి పుల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృషమూర్తి గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కార్యకర్తలు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్యా సజ్జన్, మండల యూత్ అధ్యక్షుడు బోనగిరి యాక స్వామి, రెడ్డిరాజుల రమేష్, గ్రామ పార్టీ కార్యకర్తలు కట్ల యాదవ రెడ్డి, నారెడ్డి నర్సిరెడ్డి, బిళ్ళ. రాంరెడ్డి, మరాఠి స్వామి, గుమ్మల పిచ్చయ్య, చింత సోమయ్య,కోతి నరేందర్, చింత యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుడికి పితృవియోగం

**చంద్రయ్య మృతదేహానికి నేతల నివాళి**

**దేవరుప్పుల, విశాల భారతి :** మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్ కుమార్ తండ్రి చింత చంద్రయ్య సోమవారం చనిపోయారు. మంగళవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి, తదితరులు వారి ఇంటికి వెళ్ళి చంద్రయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉడుగుల రమేష్, జిల్లా ప్రధాన



కార్యదర్శి సౌడ రమేష్, దేవరుప్పుల మండల అధ్యక్షుడు భాగాల నవీన్ రెడ్డి, దేవరుప్పుల ప్రధాన కార్యదర్శి కాసాని సత్తన్న యాదవ్, గోలి ఉప్పలయ్య, రాజోజు నరసింహ చారి,అజయ్ నాయక్,సుధాకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# గడప గడపకు కార్యక్రమం షురూ..

**ఆర్మూర్, విశాల భారతి:** మంగళవారం నందిపేట్ మండల కేంద్రంలో 163వ బూతులో ఆర్మూర్ ఎమ్మెల్యే, పియుసి చైర్మన్, నిజామాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు గడప గడపకు జీవన్ రెడ్డి కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటింటికి వెళ్లి తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు పరిపాలన, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కెసిఆర్ పరిపాలన బేరీజువేస్తూ.. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ గా నిలిచిన విధానాన్ని ప్రజలకు వివరించారు. ఆర్మూర్ నియోజకవర్గంలో గత 60 ఏళ్లలో జరగని అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అని.. వచ్చే ఎన్నికల్లో జీవన్ రెడ్డిని 60 వేల మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో నందిపేట్ మండల భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు మచ్చర్ల సాగర్, 163 బూతు నాయకులు నాగ శివ, ఉమ్మడ అశోక్, ఎద్దిగారి దినేష్, చుక్కబట్ల దీపక్, మచ్చర్ల సతీష్, నరేష్, నందిపేట్ మండల యూత్ నాయకులు దర్వాడి అశోక్, గంధం రాజశేఖర్, వార్డు మెంబర్లు గంధం సాయిలు, తల్వేద రాజేందర్, రవి, శేఖర్, రాజు, గణేష్, నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# శారద విద్యానికేతన్ స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

**ధర్పల్లి, విశాల భారతి:** ధర్పల్లి మండల కేంద్రంలోని శారద విద్యానికేతన్ స్కూల్ లో మంగళవారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పాఠశాల ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శారద విద్యానికేతన్ స్కూల్ కరస్పాండెంట్ దత్తాద్రి మాట్లాడుతూ.. పిల్లల భవిత్యాన్ని తీర్చి దిద్దడంలో తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువుదేనని అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ భారతదేశ మొదటి ఉపరాష్ట్రపతిగా పనిచేసి ఎన్నో సేవాలందించారని ఆయన అన్నారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులను, ఉపాధ్యాయుల బృందానికి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ దత్తాద్రి, రాధ, ఉమ, మహేశ్వరి, రమ, నవనీత, రమ్య, లక్షిత, గోదావరి, పావని తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మహత్య చేసుకున్న బబ్లూ కుటుంబానికి న్యాయం చేయాలి

**నారాయణఖేడ్, విశాల భారతి:** గత ఆగస్టు 8వ తేదీన బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థి బబ్లూ మృతిపై వారి తల్లిదండ్రులకు ఎన్నో అనుమానాలున్నాయని, కేసు పునర్విచారణ చేయాలని నారాయణఖేడ్ లోని తన నివాసంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జెనవాడే సంగప్ప డిమాండ్ చేశారు. బబ్లూ కుటుంబానికి న్యాయం చేస్తానని చెప్పి ఇప్పుడు వారిని రోడ్డున పడేశారని ఆయన ఆరోపించారు. విద్యార్థి తండ్రి సంతోష్ తో కలిసి సంగప్ప మీడియాతో మాట్లాడారు. గంట ముందు తండ్రితో సంతోషంగా మాట్లాడిన విద్యార్థి అంతలోనే ఏ విధంగా ఆత్మహత్య చేసుకుంటాడని సంగప్ప ప్రశ్నించారు. ఒక్క ఏడాదిలో 5 గురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీ బాసరలో ఆత్మహత్య చేసుకున్నారని, అది విద్యార్థుల పాలిట ఆలయమా, నరకమా అని ఆయన ప్రశ్నించారు. విద్యార్థి తండ్రికి ఉద్యోగం, కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయాన్ని అందించేందుకు నాయణఖేడ్ ఎమ్మెల్యే అంగీకరించారని చెప్పి అనాడు బలవంతంగా మృతదేహాన్ని ట్రిపుల్ ఐటీ యాజమాన్యం, పోలీసులు పంపించారని సంగప్ప చెప్పారు. నేడు నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే, మంత్రి హరీష్‌రావు దగ్గరకు వెళ్తే తమను తోసేస్తున్నారని తండ్రి సంతోష్ బాధపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. సంతోష్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు తాము పోరాడుతామని సంగప్ప అన్నారు. సంగప్పతో పాటు బీజేపీ జిల్లా కార్యదర్శి నగేష్ యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ రజినీకాంత్, సాయిరాం, పట్నం మాణిక్, రాజు గౌడ్, సంజయ్ పాటిల్, సురేష్ చౌహాన్ తదితరులు ఈ ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు.



# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రజల భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా మారబోతుందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జనవరి సంగప్ప అన్నారు. నిజాంపేట్ మీదుగా రైల్వేలైన్ వెళ్తున్నందున స్థానిక చౌరస్తాలో గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి స్థానిక యువకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఇప్పటికే నిజాంపేట్ మీదుగా జాతీయ రహదారి 161 నిర్మాణం జరగడంతో ఈ ప్రాంత స్థితి గతులు మారిపోయాయని ఆయన పేర్కొన్నారు. ఇక అదిలాబాద్, బోధన్, నిజాంపేట్, సంగారెడ్డి మీదుగా పటాన్చెరు వరకు రైల్వే లైన్ నిర్మాణం అయితే ఈ ప్రాంత రూపురేఖలు మారిపోవడం ఖాయం అని ఆయన జోస్యం చెప్పారు. రైల్వే లైన్ మంజూరు చేసిన ప్రధాని మోడీకి జయహో, జయహో అనే నినాదాలతో యువత పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మునిగేపల్లికి చెందిన మహేందర్ కు కండువా కప్పి సంగప్ప బిజెపిలోకి ఆహ్వానించారు. ఈ పాలాభిషేకంలో నిజాంపేట మండల నాయకులు పుట్టి కాశీనాథ్, నాగ్ ధర్ మల్లేశం, సంజు పాటిల్, పట్నం మాణిక్, రామకృష్ణ, రాజు గౌడ్, సాయి, కిట్టు, శ్రీకాంత్, అజయ్, రాజు, గోపాల్, పుండరీకం, దుర్గాప్రసాద్, మోహన్, నారాయణ, శ్రీకాంత్, పోచయ్య, సంగమేష్, సాయ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సింహగర్జన బహిరంగ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**పెద్దపల్లి, విశాల భారతి:** ఈనెల 10వ తేదీన హైదరాబాద్ సరూర్ నగర్ లో జరగనున్న బీసీ సింహగర్జన బహిరంగ సభ వాల్ పోస్టర్ ను బీసీ నాయకులతో కలిసి బీఎస్పి పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ దాసరి ఉషతో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మూసవేణి రమేష్ గౌడ్ కలిసి గురువారం పెద్దపల్లి పట్టణం జండా చౌరస్తా కాన్షిరం విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. దాసరి ఉష మాట్లాడుతూ.. 60 లక్షల జనాభా ఉన్న ముదిరాజులకు ఒక్క ఎమ్మెల్యే టికెట్ కూడా ఇవ్వకపోవడం దారుణమని, సూర్యాపేటలో బీసీ బిడ్డ అయిన వట్టే జానయ్యపై జరిగిన అన్యాయని గుర్తు చేశారు. అదేవిధంగా బీసీ సింహగర్జన బహిరంగ సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి లక్ష్మణ్, టిడిపి సీనియర్ నాయకులు కోల కిషన్, మేర సంఘం జిల్లా అధ్యక్షులు రామగిరి చంద్రమౌళి, మైనార్టీ నాయకులు సహనవాజ్ హైమద్, బీసీ సంఘం ఉపాధ్యక్షులు తోట రాజకుమార్, బీసి విద్యార్థి సంఘం అధ్యక్షులు సాయి, సిపిఎం నాయకులు సంపత్, తాపీ మేస్త్రి సంఘం అధ్యక్షులు సంపత్, రజక సంఘం జిల్లా కార్యదర్శి ముదునూరి స్వామి, కుమ్మరి సవిత, రామిల్ల శారద, ఎండి అజీమ్, చిన్ను, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చంద్రయ్య కుటుంబ సభ్యులకు ఎంపీపీ పరామర్శ

**దేవరుప్పుల, విశాల భారతి :** మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్ తండ్రి చింత చంద్రయ్య నిన్న మధ్యాహ్నం మృతిచెందగా ఈ రోజు సాయంత్రం వారి ఇంటికి వెళ్ళి చంద్రయ్య భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కన్నీరు పెట్టుకున్న మండల ఎంపిపి బస్వ సావిత్రి మల్లేశం. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొల్లురి సోమయ్య, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, యాకూబ్ పాషా, పరుషరాములు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలిని సన్మానించిన బిజెపి నాయకులు



**సుల్తానాబాద్, విశాల భారతి:** సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా సుల్తానాబాద్ పట్టణ పరిధిలో బిజెపి నాయకులు రిటైర్ ప్రధాన ఉపాధ్యాయురాలుని సన్మానించారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తిలో 35 సం.రాలు కృషిచేసి ఎంతో మంది విద్యార్థులకు విద్యబోధనలు అందించి, వారి భవిష్యత్తుకు బంగారు భాట వేసి, వేల మంది విద్యార్థులను తీర్చిదిద్దిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు SNC వనజ మేడంనీ సుల్తానాబాద్ బిజెపి ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఓబీసీ అధ్యక్షులు చిట్టవేణి సదయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి గజబింకర్ పవన్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి బుర్ర సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత చదువుకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహాయం



**ఆమనగల్లు, విశాల భారతి :** ఆమనగల్లు మున్సిపాలిటీలో నిరుపేద కుటుంబానికి చెందిన జిహర్షిని ఉన్నత చదువుకు ఆర్థికంగా ఇబ్బందిగా ఉందని తెలుసుకున్న యువ నాయకులు నాగిళ్ల జగన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దృష్టికి సమస్యను తీసుకుకెల్లగా సమస్య విన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అమ్మాయి చదువు కోసం తన ట్రస్ట్ ద్వారా పదివేల రూపాయల చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్, నాయకులు శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## టీయూడబ్ల్యూజే హెచ్ 143లో చేరిన జర్నలిస్ట్‌లు

**బెల్లంపల్లి, విశాల భారతి:** టీయూడబ్ల్యూజే హెచ్ 143 మంచిర్యాల జిల్లా కో కన్వీనర్ రేణికుంట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు జర్నలిస్ట్ లు యూనియన్ లో చేరారు. యూనియన్ లో చేరిన జర్నలిస్ట్ లకు శ్రీనివాస్ సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ లో చేరిన జర్నలిస్ట్ లు మాట్లాడుతూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే హెచ్ 143) యూనియన్, అల్లం నారాయణ , సీనియర్ జర్నలిస్ట్, ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, మారుతి సాగర్, ఇస్మాయిల్ ల నాయకత్వంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు.. వారి విధానాలు నచ్చి మేము యూనియన్ లో చేరడం జరిగింది. ఇప్పటి నుండి యూనియన్ నియమనిబంధనలకు అనుగుణంగా పని చేస్తామని తెలియజేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న చలం



**ఆమనగల్లు, విశాల భారతి:** ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ టెక్నో స్కూల్ లో జీవశాస్త్ర ఉపాధ్యాయునిగా పని చేస్తున్న గోరెంట్ల చలం రంగారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికయ్యారు. గత 10 సంవత్సరాలుగా లిటిల్ స్కాలర్స్ టెక్నో స్కూల్ లో ఉత్తమ సేవలు అందిస్తున్న చలంకు జిల్లా ఉత్తమ అవార్డు రావడంతో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేసారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, జిల్లా జడ్పీఛైర్పర్సన్ అనిత రెడ్డిల ద్వారా చలం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం చుక్క అల్లాజీ గౌడ్, సుదర్శన్ రెడ్డి, సావిత్రి, సుజాత, ఉపాధ్యాయులు యాదయ్య, హైమావతి, శ్వేత, స్వాతి, రాధిక, పేరెంట్ గజ్జె బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## సబ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగాలు పొందిన 64 మందికి సన్మానం

**మనగల్లు, విశాల భారతి :** నందు ఆర్మీ ఫిజికల్ అకాడమీ శిక్షణ పొంది సబ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగాలు సాధించిన 64 మంది యువతి, యువకులకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఘనంగా సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జడ్పిటిసి ఉప్పల వేంకటేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు పట్టుదలతో కృషి చేస్తే ఎంతటి శక్తినైన పొందవచ్చనీ.. ఈ ఫలితాలే దానికి నిదర్శనమని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుండే ఒక ఆశయం, సంకల్పం పెట్టుకొని కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జడ్పిటిసి ఉప్పల వేంకటేశ్ తో పాటు తలకొండపల్లి ఎంపిపి నిర్మలశ్రీశైలం గౌడ్, సర్పంచ్ల సంఘం అధ్యక్షులు గోపాల్ నాయక్, నందు ఆర్మీ ఫౌండర్, సర్పంచ్‌లు లలిత జ్యోతయ్య, హనుమాన్ నాయక్ సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ యాదవ్, చుక్కపూర్ మాజీ ఎంపిటీసి యాదయ్య, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ ఉప్పల అఖిల్, తావుర్య నాయక్, రజినికాంత్, రవి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**బిజెపి నేత కొయ్యల ఏమాజి డిమాండ్**

**బెల్లంపల్లి, విశాలభారతి:** ఆశ వర్కర్లకు కనీస వేతనాలు ఇవ్వాలనీ, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ పోరాటం చేస్తున్న ఆశ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బెల్లంపల్లి అసెంబ్లీ ఇంచార్జి కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు. బెల్లంపల్లి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తాల్ల గురిజాల పి హెచ్ సి కేంద్రాల వద్ద ధర్నా చేస్తున్న ఆశా కార్యకర్తలకు సంఘీభావం ప్రకటించి బిజేపి పార్టీ నుండి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ ఆశ వర్కర్లతో రాష్ట్ర ప్రభుత్వం వెట్టి చాకిరి చేయిస్తూ, పని భారం పెంచిందన్నారు. కానీ పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా.. శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు. వారికి కనీస వేతనం 18,000 రూపాయలు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు సైతం కనీస వేతనాలు 26,000 రూపాయలు ఇవ్వాలని చెప్పినా రాష్ట్ర ప్రభుత్వం బేఖాతరు చేస్తున్నాదని అన్నారు. మహిళలను వేదిస్తున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యను చిత్తుగా ఓడించాలని పిలుపునిచారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేశవ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, ఎస్.సి మోర్చ జిల్లా కార్యదర్శి నవీన్, శ్రావణ్ కుమార్, నర్సింగ్, ఆశ వర్కర్ల యూనియన్ అధ్యక్షులు సమ్మక్క, పుష్పాలత ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



# దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్టు

**బెల్లంపల్లి, విశాల భారతి:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని నందిని టెంట్ హౌస్ ఓనర్ రాజు కుమార్ తన ఇంట్లో ఉంచిన మూడు లక్షల ఇరువై వేల రూపాయలు గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని ఫిర్యాదు చేయగా.. బెల్లంపల్లి పట్టణ ఇన్స్పెక్టర్ శంకరయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా.. బెల్లంపల్లి కాంటా ఏరియాలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి అనుమానస్పదంగా పోలీసు వారిని చూసి పారిపోతుండగా అతన్ని పట్టుకొని అదుపులోకి తీసుకొని వెంటనే పోలీస్ స్టేషన్ కి తరలించి విచారించగా అతడు గతంలో చేసిన నేరాలు ఒప్పుకోవడం జరిగిందని బెల్లంపల్లి పట్టణ ఇన్స్పెక్టర్ శంకరయ్య తెలిపారు. నిందితుని వివరాలు.. నిందితుడు మురుకుట్ల కిరణ్ అలియాస్ కిరణ్ కుమార్ కూలి పని చేసుకుంటూ జీవిస్తూ వచ్చిన డబ్బులు జలసాలకి, చెడు అలవాట్లకి సరిపోక దొంగతనాలకు పాల్పడి గతంలో బెల్లంపల్లి పోలీసులకు పట్టుబడి జైలుకు వెల్లాడు. జైలు నుండి తిరిగి వచ్చినాక షంషీర్ నగర్ లోని నందిని టెంట్ హౌస్ లో పనిచేస్తున్నాడు. కూలిగా వచ్చిన డబ్బులు సరిపోక దొంగతనం ద్వారా సులువుగా వచ్చే డబ్బులకు అలవాటు పడి మళ్ళీ దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నాడు. అతని నిర్ణయంలో భాగంగా నందిని టెంట్ హౌస్ ఓనర్ రాజు కుమార్ కి టెంట్ హౌస్ కలెక్షన్ డబ్బులు వచ్చాయని తెలిసి వాటిని ఎలాగైనా దొంగలించాలని నిర్ణయించుకొని 02082023 రోజున ఓనర్ రాజు ఇంటికి తాళం వేసి తన చెల్లి ఇంటికి వెళ్ళగా అదే రోజు రాత్రి ఇంటి వెనక డోర్ ద్వారా లోపలికి వెళ్లి 3,20,000 రూపాయలు దొంగలింకాదు. ఆపై బెల్లంపల్లి నుండి విజయవాడకు వెళ్ళినాడు. అనంతరం 05092023న హైదరాబాదు నుండి బెల్లంపల్లికి రాగా బెల్లంపల్లి కాంటా ఏరియాలో నిందితున్ని పోలీసులు పట్టుకోవడం జరిగింది. నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనాలు చేశానని.. తను చేసిన నేరాలు ఒప్పుకున్నడు. నిందితుని వద్దనుండి ఒక సెల్ ఫోన్, రూ.2,06,910 నగదు స్వాధీనం చేసుకున్నారు.



## కృష్ణస్వామి ముదిరాజ్ విగ్రహ ఆవిష్కరణ సక్సెస్ చేయండి..

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ పట్టణంలో 7వ తేదీన ముదిరాజ్ జాతిపిత కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి సందర్భంగా నారాయణఖేడ్లో ముదిరాజ్ కులస్తుల మందరం కలిసి కృష్ణస్వామి ముదిరాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలని ముదిరాజ్ సంఘం నాయకులు మంగళవారం తెలిపారు. 7వ తేదీన ఉదయం 10:30 గంటలకు మంగళపేట్ లోని ముదిరాజ్ భవనం వద్దకు స్థానిక భవాని మందిరం నుండి ర్యాలీగా బయలుదేరి శ్రీకృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహ ఆవిష్కరణ చేశారు. అనంతరం అక్కడి నుండి నారాయణఖేడ్ రాజీవ్ గాంధీ చౌరస్తా నుండి స్థానిక సాయిబాబా ఫంక్షన్ హాల్ లో ముదిరాజుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరపనున్న ముదిరాజులు పెద్ద సంఖ్యలో హాజరై పై కార్యక్రమాలు విజయవంతం చేయాలని కోరారు.



# మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి మెగా ప్రశంసలు

నవీన్ పొలిశెట్టి, స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి కాంబినేషన్‌లో రూపొందిన రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి'కు మెగాస్టార్ చిరంజీవి ప్రశంసలు లభించాయి. ఈ సినిమాను ఆద్యంతం తనను ఆకట్టుకుందని, ఈ హిలేరియస్ ఎంటర్ టైనర్ ను ప్రేక్షకులు కూడా ఎంజాయ్ చేస్తారని చిరంజీవి అన్నారు. నవీన్ పోలిశెట్టి, అనుష్క నటనను మెగాస్టార్ అప్రిషియేట్ చేశారు. 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' సినిమా చూసిన అనంతరం మెగాస్టార్ చిరంజీవి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ సినిమా చేశారంటూ హీరో నవీన్ పోలిశెట్టి, యూవీ క్రియేషన్స్ విక్కీ, డైరెక్టర్ పి.మహేశ్ బాబును అభినందించారు. మెగాస్టార్ చిరంజీవి స్పందన చూస్తే 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' చూశాను.. మొదటి నుంచి చివరి దాకా ఎంతగానో ఆకట్టుకున్న హిలేరియస్ ఎంటర్టైనర్. నేటి యువత ఆలోచనా విధానాన్ని రిఫ్లెక్ట్ చేస్తూ తీసుకున్న సరికొత్త కథాంశం, 'జాతి రత్నాలు' కి రెట్టింపు ఎనర్జీ ని, వినోదాన్ని అందచేసిన నవీన్ పోలిశెట్టి, కొంచెం గ్యాప్ తర్వాత కనిపిస్తున్నా మరింత అందంగా, బ్యూటిఫుల్ గా వున్న మనందరి 'దేవసేన', అనూష్క శెట్టి లు ఈ చిత్రానికి ప్రాణం పోశారు. ఫుల్ లెంగ్త్ ఎంటర్టైనర్ అవటంతో పాటు ఎమోషన్స్ ని కూడా అద్భుతంగా మిక్స్ చేసి రక్తి కట్టించేలా రూపుదిద్దిన డైరెక్టర్ మహేశ్ బాబుని అభినందించాల్సిందే. ఈ చిత్రానికి తొలి ప్రేక్షకుడ్ని నేనే.. ఆ హిలేరియస్ మూమెంట్స్ ఎంతగానో ఎంజాయ్ చేశాను. మరోసారి థియేటర్ లో ప్రేక్షకులందరి తోనూ ఎంజాయ్ చేయాలన్న బలమైన కోరిక నాకు కలిగింది. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి వందశాతం ఆడియన్స్ ని నవ్వుల బాట పట్టిస్తారనటంలో సందేహం లేదు!!!. అని పేర్కొన్నారు.



# టైగర్ నాగేశ్వరరావు ఐదు భాషల్లో పాట విడుదల

మాస్ మహారాజా రవితేజ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ఈ పాన్ ఇండియా మూవీ 'టైగర్ నాగేశ్వరరావు' భారతదేశంలోని అతిపెద్ద దొంగ ఇన్ ఫేమస్ యాక్ట్స్ గురించి మాత్రమే కాదు అతని జీవితంలోని ఇతర కోణాలను ప్రజెంట్ చేస్తుంది. టైగర్ నాగేశ్వరరావు ప్రేయసి సారా పాత్రలో నుపుర్ సనన్ లుక్ ను ఇది వరకే మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ రోజు మేకర్స్ ఈ చిత్రం ఫస్ట్ సింగల్ ని సౌత్ ఇండియా భాషలు, హిందీలో విడుదల చేయడం ద్వారా సినిమా మ్యూజికల్ ప్రమోషన్‌లను గ్రాండ్ గా ప్రారంభించారు. ''ఏక్ దమ్ ఏక్ దమ్' పాట పెప్పీయెస్ట్ సాంగ్ ఆఫ్ ది ఇయర్ గా నిలవనుంది. ప్రేక్షకులు, మ్యూజిక్ లవర్స్ పల్స్ తెలిసిన కంపోజర్స్ లో జివి ప్రకాష్ కుమార్ ఒకరు. ఏక్ దమ్ ఏక్ దమ్ పాటలో డ్యాన్స్ రిథమ్స్ ఎక్స్ టార్డినరిగా వున్నాయి. జివి తన ఇన్‌స్ట్రుమెంటేషన్, కంపోజిషన్ తో పాటకు రెట్రో అనుభూతిని తెచ్చారు. భాస్కరభట్ల సాహిత్యం నేటివిటీని జోడించగా, అనురాగ్ కులకర్ణి అద్భుతంగా ఆలపించారు. పాపులర్ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ ట్రాక్‌లోని ఎనర్జిటిక్ బీట్‌లకు సరిగ్గా సరిపోయే ఎలక్ట్రిఫైయింగ్, ట్రెండీ హుక్ స్టెప్‌ను క్రియేట్ చేశారు. రవితేజ యంగ్ గా కనిపించారు. రవితేజ డ్యాన్స్ యూత్, మాస్‌ని ఖచ్చితంగా మెప్పిస్తుంది. కాస్ట్యూమ్స్, సెట్లు కూడా రెట్రో అనుభూతిని పెంచుతాయి. ఈ పాటకు ఇన్స్టంట్ రెస్పాన్స్ వస్తోంది. రాబోయే రోజుల్లో మ్యూజిక్ చార్ట్‌లలో అగ్రస్థానానికి చేరుకుంటుంది.




# 15 గోల్డెన్ ఇయర్స్ పూర్తి చేసుకున్న నాని

ఎలాంటి సినిమా నేపథ్యం లేకుండా ఇండస్ట్రీకి వచ్చి స్వయంకృషితో స్టార్ హీరోగా ఎదిగారు నాని. అసిస్టెంట్ డైరెక్టర్ స్థాయి నుంచి నాచురల్ స్టార్‌గా ఎదిగి ఎంతోమంది అభిమానులను సొంతం చేసుకొని, ఎందరికో స్ఫూర్తిగా నిలిచారు. నేటితో ఇండస్ట్రీలో సక్సెస్ ఫుల్ గా 15 ఏళ్ళు పూర్తి చేసుకున్నారు నాని. నాని కథానాయకుడిగా పరిచయమైన 'అష్టా చమ్మా' సినిమా 15 ఏళ్ళు పూర్తి చేసుకుంది. తన అద్భుతమైన నటనతో తొలి సినిమాతో ప్రేక్షకుల మనసులో ముద్రవేసుకున్నారు నాని. ఇంద్రగంటి మోహన కృష్ణ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఘన విజయం సాధించింది. 15 ఏళ్ల సినిమా ప్రయాణంలో వైవిధ్యమైన పాత్రలతో అద్భుతమైన విజయాలతో ప్రేక్షకులని విశేషంగా అలరిస్తున్నారు నాని. 'దసరా'తో పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ అందుకున్న నాని.. ప్రస్తుతం మరో పాన్ ఇండియా ఎంటర్ టైనర్ 'హాయ్ నాన్న' చేస్తున్నారు. డిసెంబర్ 21న ఈ చిత్రం విడుదల కానుంది.

# బాలయ్యను చూస్తే సొంత బాబాయ్‌లా అనిపించారు

ప్రస్తుతం టాలీవుడ్‌లో యువ హీరోయిన్ శ్రీలీల హవా నడుస్తోంది. చిన్న వయసులోనే అటు యువ హీరోలు, ఇటు స్టార్లతో నటిస్తోంది. సీనియర్ హీరో బాలకృష్ణ హీరోగా నటిస్తున్న 'భగవంత్ కేసరి' సినిమాలో కీలక పాత్ర పోషిస్తోంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో బాలయ్య, శ్రీలీల బాబాయ్, కూతుళ్లుగా నటించారు. చిత్రం నుంచి ఇటీవల విడుదలైన తొలి పాటలో ఇద్దరూ తమ డ్యాన్స్‌తో అభిమానులను ఆకట్టుకున్నారు. 'భగవంత్ కేసరి' విశేషాలు, బాలయ్యతో తెర పంచుకున్న అనుభవాలను శ్రీలీల తాజాగా వెల్లడిస్తూ, బాలయ్యపై ప్రశంసల వర్షం కురిపించింది. ఈ సినిమా చేస్తున్నంతసేపు ఆయన తనకు సొంత బాబాయ్‌లాగే అనిపించారని చెప్పింది.



సెట్ లో బాలయ్య సైతం తనను అలాగే చూసుకున్నారని చెప్పింది. మరో అవకాశం వస్తే మళ్లీ బాలయ్యతో నటించాలని ఉన్నట్టు తెలిపింది. ఇక, సెట్‌లో సాటి నటులకు బాలకృష్ణ ఇచ్చే గౌరవం చూసి తాను ఫిదా అయిపోయానని చెప్పింది.



# 'వెపన్' గ్లింప్స్ విడుదల

మిర్చి, బాహుబలి సహా ఎన్నో చిత్రాల్లో నటించిన కోలీవుడ్ వెర్సటైల్ యాక్టర్ సత్యరాజ్, అశ్విన్స్, జైలర్ చిత్రాల్లో మెప్పించిన యాక్టర్ వసంత్ రవి ప్రధాన పాత్రధారులుగా నటిస్తోన్న సస్పెన్స్ థ్రిల్లర్ 'వెపన్'. మిలియన్ స్టూడియో బ్యానర్ పై గుహన్ సెన్నియప్పన్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. ఈ సినిమా గ్లింప్స్‌ను మేకర్స్ మంగళవారం హైదరాబాద్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన ప్రెస్ మీట్ లో సత్యరాజ్, వసంత్ రవి, తాన్యా హోప్, రాజీవ్ మీనన్, నిర్మాత మన్సూర్, పివిఆర్ హెడ్ మీనా, రాజీవ్ పిళ్లై, డైరెక్టర్ గుహన్ సెన్నియప్పన్ తదితరులు పాల్గొన్నారు. సత్యరాజ్ మాట్లాడుతూ ''వెపన్' లాంటి ఓ సినిమాను తీయాలంటే నటీనటులకంటే ముందుగా డైరెక్టర్, ప్రొడ్యూసర్స్, సినిమాటోగ్రాఫర్, వి.ఎఫ్.ఎక్స్ టెక్నీషియన్స్ వాళ్లే కీలకం. వాళ్ల తర్వాత యాక్టర్స్ కు ప్రాధాన్యత అని నా అభిప్రాయం. వెపన్ సినిమా విషయానికి వస్తే చాలా మంచి టీమ్ కుదిరింది డిఫరెంట్ కాన్సెప్ మూవీ. నిర్మాతలైతే మరో ఆలోచన లేకుండా ఖర్చు పెట్టి సినిమాను అద్భుతంగా రూపొందిస్తున్నారు. డైరెక్టర్ గుహన్ అయితే సరికొత్త విజన్ తో సినిమాను ఆవిష్కరించారు. వసంత్ రవి ఇప్పుడు పాన్ ఇండియా యాక్టర్ అయ్యాడు. తన నటన గురించి నేను ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తాన్యా హోప్, రాజీవ్ మీనన్, రాజీవ్ పిళ్లై ఇలా అందరూ చక్కగా వర్క్ చేశారు. బాహుబలి కంటే ఈ సినిమాలో ఎక్కువ యాక్షన్ సీన్స్ లో నటించాను. అయితే చక్కగా ఫైట్ మాస్టర్ డిజైన్ చేయటంతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆ సన్నివేశాలను పూర్తి చేశాం. త్వరలోనే సినిమాను మీ ముందుకు తీసుకు రావటానికి నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు'' అన్నారు.



# వంద ఫ్యామిలీస్ సెలెక్ట్ చేసి లక్ష చొప్పున కోటి రూపాయలు

**: హీరో విజయ్ దేవరకొండ**

టాలీవుడ్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీ ఖుషి. విజయ్ దేవరకొండ, సమంత జంటగా నటించిన ఈ సినిమా లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా అందరినీ ఆకట్టుకుంది. మూడు రోజుల్లో 70.23 కోట్ల రూపాయలు రాబట్టిన ఖుషి బ్లాక్ బస్టర్ సెలబ్రేషన్స్ విశాఖలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ, నిర్మాత నవీన్ యెర్నేని, దర్శకుడు శివ నిర్వాణ తదితర చిత్రబృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైత్రీ డిస్ట్రిబ్యూటర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ నైజాం ఏరియాలో ఖుషి సినిమాకు మూడు రోజుల్లోనే పెట్టుబడి 75శాతం తిరిగి వచ్చింది. విజయ్ దేవరకొండ కెరీర్ లో హయ్యెస్ట్ ఫస్ట్ 3డేస్ కలెక్షన్ ఖుషిదే. ఈ కలెక్షన్స్ ఇక్కడితో ఆగవు. లాంగ్ రన్ ఉంటుంది. ఫ్యామిలీస్, యూత్ అందరూ ఖుషికి కనెక్ట్ అయ్యారు. అన్నారు. నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ మా సంస్థకు ఖుషి లాంటి మెమొరబుల్ మూవీ ఇచ్చిన విజయ్, సమంత, శివ అందరికీ థ్యాంక్స్. మణిరత్నం రోజా లాంటి ఫీల్ ఇచ్చే సినిమా ఇది. ఖుషి రిలీజైన ఉదయం నుంచి ఇప్పటిదాకా కంటిన్యూగా యూఎస్ కాల్స్ వస్తున్నాయి. సినిమా బాగుందని అక్కడి వారు చెబుతున్నారు.ఈ సక్సెస్ సెలబ్రేషన్స్ ఈవెంట్స్ మరో రెండు వారాల్లో మరిన్ని జరిపిస్తాం. అన్నారు. హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ ఖుషి మీద మీరు చూపిస్తున్న ప్రేమ నాకు తెలుస్తోంది. నేను ఇంట్లో ఉన్నా ఆ ప్రేమను ఫీలవుతున్నా. నా మీద, నా సినిమా మీద అటాక్స్ జరుగుతున్నాయి. ఖుషి ఒక సింపుల్, క్యూట్ ఎమోషనల్ లవ్ స్టోరి. నా సినిమాలు విజయం సాధించాలని మీరంతా కోరుకుంటున్నారు. ఇప్పటి నుంచి నేను నా ఫ్యామిలీతో పాటు హండ్రెడ్ పర్సెంట్ మీ కోసం కూడా పనిచేస్తా. మీరెప్పుడూ నవ్వుతూ ఉండాలి. ఖుషి సంపాదన నుంచి కోటి రూపాయలు నా ఫ్యామిలీ అయిన మీకు ఇస్తున్నా. మరో పది రోజుల్లో వంద ఫ్యామిలీస్ ను సెలెక్ట్ చేసి ప్రతి ఫ్యామిలీకి లక్ష రూపాయల చెక్ నేను అందిస్తా. నా హ్యాపీనెస్ లాగే నా సంపాదన కూడా మీతో షేర్ చేసుకుంటా. మీరంతా దేవర ఫ్యామిలీ. మీరు చూపిస్తున్న ప్రేమకు థ్యాంక్యూ. అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.